



తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ



B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com

సబ్ ఎడిటర్లు కావలెను.

ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రాల ప్రజల అభిమానాన్ని చురగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డిస్క్, జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.

ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజీనేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్‌ఫ్రం హోమ్ కల్పించబడును.


సంప్రదించుటకు : 7702866885, 9059324231



సంపుటి-4 సంచిక-334 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ బుధవారం 2, ఏప్రిల్ 2025 హైదరాబాద్ పేజీ:16 వెల రూ. 6/-


## నక్సలిజం అంతుచూస్తాం..

- 2026 నాటికి పూర్తిగా అంతం చేస్తాం
- ప్రభావిత జిల్లాలు 12నుంచి ఆరుకు తగ్గాయి
- 4,5 తేదీల్లో ఛత్తీస్‌గఢ్‌లో అమిత్‌షా పర్యటన
- ఉన్నతస్థాయి భేటీ నిర్వహించనున్న కేంద్ర హెూం మంత్రి
- అనంతరం 7,8తేదీల్లో జమ్మకశ్మీర్‌లో పర్యటన



అక్షర విజేత, న్యూఢిల్లీ

2026 నాటికి దేశంలో నక్సలిజాన్ని మోదీ ప్రభుత్వం పూర్తిగా నిర్మూలిస్తుందని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా అన్నారు. దేశంలో ప్రస్తుతం నక్సల్స్ ప్రభావిత జిల్లాలు 12 నుంచి ఆరుకు తగ్గినట్లు వెల్లడించారు. నక్సల్ రహిత భారత్‌ను నిర్మించే దిశగా మరో మైలు రాయిని చేరుకున్నామన్నారు. ఛత్తీస్‌గఢ్ అడవుల్లో కొన్ని రోజులుగా వరుస ఎన్‌కౌంటర్లు చోటు చేసుకుంటున్నాయి. నక్సల్ వ్యతిరేక ఆపరేషన్‌లో భాగంగా భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు జరుగుతున్నాయి. ఈ కాల్పుల్లో అనేక మంది మావోయిస్టులు హతమవుతున్నారు. ఈ నేపథ్యంలో మావోయిస్టుల ఏరివేతపై అమిత్ షా తాజాగా స్పందించారు. దేశంలో నక్సలిజాన్ని అంతం చేసేందుకు ఎన్డీయే ప్రభుత్వం కఠినమైన విధానాన్ని అవలంభిస్తుందన్నారు.

-మిగతా2లో

## త్వరలోనే భారత్‌కు వస్తా

### సునీతా విలియమ్స్






## హెచ్‌సీయులో ఇంచు భూమి కూడా గుంజుకోలేదు

- (హెచ్‌సీయూ)కి 534.28 ఎకరాల భూమిని 2004 ఫిబ్రవరి 3న రెవెన్యూ అధికారులకు అప్పగింత
- గోపన్‌పల్లి గ్రామంలోని సర్వే నెం.36లో 191.36ఎకరాలు, సర్వేనెంబర్ 37లో 205.20ఎకరాలను (హెచ్‌సీయూ)కి భూ బదలాయింపు
- ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి (హెచ్‌సీయూ) సంబంధించిన ఇంచు భూమిని కూడా ప్రజా ప్రభుత్వం గుంజు కోలేదని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ప్రైవేట్ వ్యక్తి చేతుల్లో అన్యాక్రాంతమైన రాష్ట్ర సంపదను న్యాయస్థానంలో పోరాడి విజయం సాధించి తిరిగి ప్రజలకు ఆస్తిగా ప్రజా ప్రభుత్వం తీసుకొచ్చిందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు తెలిపారు.మంగళవారం రాష్ట్ర సచివాలయంలో మంత్రులు దుదిల్ల శ్రీధర్ బాబు, పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు.

అక్షర విజేత, హైదరాబాద్:



## ద్వైపాక్షిక సంబంధాలపై చిలీ అధ్యక్షుడితో ప్రధాని చర్చలు

అక్షర విజేత, న్యూఢిల్లీ

చిలీ అధ్యక్షుడు గాబ్రియేట్ బోరిక్ ఫాంట్ భారత్ పర్యటనలో భాగంగా ఢిల్లీకి చేరుకున్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో భారత ప్రధాని మోడీని ఆయన కలిశారు. ఇరు దేశాల నేతలు ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించనున్నారని భారత విదేశాంగ మంత్రిత్వశాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ వెల్లడించారు. కాగా, భారత్ పర్యటనలో భాగంగా ఫాంట్ ఢిల్లీలోని మహాత్మాగాంధీ రాజ్‌ఘాట్‌కు చేరుకుని గాంధీజీకి నివాళులర్పించారు.

-మిగతా2లో

## మహాత్మా గాంధీ మునిమనవడికి సుప్రీంకోర్టులో షాక్..



అక్షర విజేత, న్యూఢిల్లీ

సబర్మతి ఆశ్రమాన్ని ఆధునికీకరించాలనే గుజరాత్ ప్రభుత్వ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ మహాత్మా గాంధీ మునిమనవడు తుషార్ గాంధీ దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఈ ప్రాజెక్టుతో ఆశ్రమం రూపురేఖలు మారిపోతాయని, ఆశ్రమ విశిష్టత దెబ్బతింటుందని తుషార్ గాంధీ ఆరోపించారు. అయితే, కోర్టు ఆయన వాదనలను తోసిపుచ్చింది. తుషార్ గాంధీ పిటిషన్ పై విచారణ జరిపిన సుప్రీం ధర్మాసనం పిటిషనర్ ఆందోళనలను పరిగణనలోకి తీసుకున్నప్పటికీ, ప్రాజెక్టును నిలిపివేయడానికి తగిన కారణాలు లేవని అభిప్రాయపడింది.

-మిగతా2లో

## హెచ్‌సీఏ, సన్‌రైజర్స్ వివాదం విచారణ షురూ



అక్షర విజేత, హైదరాబాద్:

ఉచిత పాస్‌ల కోసం హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) తమను తీవ్ర ఒత్తిడికి గురి చేస్తోందని, అధ్యక్షుడు జగన్మోహనరావు పలుమార్లు బెదిరించారని సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్‌ఆర్‌హెచ్) ఆరోపించిన విషయం తెలిసిందే. ఇలాగైతే తాము హైదరాబాద్ వదిలి వెళ్లిపోతామని సన్‌రైజర్స్ హెచ్చరించింది కూడా. సన్‌రైజర్స్ ఆరోపణల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచారణకు ఆదేశించారు.



## కుప్ప కూలిన స్టాక్ మార్కెట్

- నేడు రూ.13 లక్షల కోట్ల సంపద ఆవిరి
- భారీ నష్టాలతో మదుపర్లకు కుదుపు
- ట్రంప్ ప్రతీకార టారిఫ్ తో షేర్స్ భారీగా పతనం
- ఐటి నుంచి బ్యాంక్ షేర్ల వరకు నష్టాలే నష్టాలు
- బేర్ దెబ్బకు ఆర్థిక రంగం కుదేలు

వివరాలు 2లో..

## రేపు పార్లమెంట్‌లో వక్ఫ్ బిల్లును ప్రవేశపెడతాం

కేంద్ర పార్లమెంట్ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు



వివరాలు 2లో..

# నక్సలిజం అంతుచూస్తాం..

దేశంలో మావోయిస్టుల హింస, భావజాలాన్ని నిర్మూలించి శాంతిని నెలకొల్పాలని ప్రధాని మోదీ నిర్ణయించుకున్నారని.. ఇందులో భాగంగా సురక్షిత భారత్‌ను నిర్మించడానికి తాము కృషి చేస్తున్నామని అన్నారు.

**ఛత్తీస్‌గఢ్‌కు వెళ్లనున్న అమిత్‌షా..**

హెూంమంత్రిత్వ శాఖ రూపొందించిన నివేదికల ప్రకారం.. దేశంలో నక్సల్స్ ప్రభావిత జిల్లాలు 12 ఉన్నాయి. అధికారిక రికార్డుల ప్రకారం.. 2015లో ఇవి 35ఉండగా..2018 నాటికి 30కి తగ్గాయి. 2021నాటికి 25కు వచ్చాయి. తాజాగా వాటి సంఖ్య 6కు చేరింది. మరోవైపు రాష్ట్రంలో నక్సల్ వ్యతిరేక కార్యకలాపాలను సమీక్షించేందుకు అమిత్ షా ఈనెల 4, 5 తేదీల్లో ఛత్తీస్‌గఢ్‌లో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ఉన్నతస్థాయి సమావేశాలు నిర్వహించనున్నారు. ప్రస్తుతం ఆ రాష్ట్రంలో కొనసాగుతున్న నక్సల్ వ్యతిరేక ఆపరేషన్ కార్యకలాపాలను సమీక్షించనున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. అనంతరం షా ఏప్రిల్ 7, 8 తేదీల్లో జమ్ముకశ్మీర్‌లో పర్యటించే అవకాశం ఉంది.

# త్వరలోనే భారత్‌కు వస్తా

అక్షర విజేత, హైదరాబాద్:

తన తండ్రి పుట్టిన భారత్‌ను త్వరలోనే చూస్తానని.. బంధువులు, ప్రజలతో అంతరిక్ష అనుభవాలను పంచుకుంటానని తెలిపారు. స్పేస్ ఎక్స్ నుంచి హిమాలయాలను దాటుకుని వెళ్తుండగా చాలా బాగుందని.. ఆ దృశ్యాలను బుచ్ విల్మోర్ కెమెరాలో బంధించినట్లు చెప్పారు. ఇక గుజరాత్, ముంబై ప్రాంతాల మీదగా వెళ్లినప్పుడు జాలర్ల పడవలు సిగ్నల్‌లాగా కనిపించాయని పేర్కొన్నారు. వారం రోజుల అంతరిక్ష పర్యటనకు వెళ్లిన సునీతా.. సాంకేతిక లోపం కారణంగా దాదాపు 9 నెలలు స్పేస్‌లోనే ఉండిపోవల్సి వచ్చింది. ఎట్టకేలకు ఇటీవల పుడమిని ముద్దాడారు. తాజాగా బాహ్య ప్రపంచం ముందుకు వచ్చిన ఆమె.. అంతరిక్ష పర్యటన అనుభవాలు మీడియాతో పంచుకున్నారు. భారత్ గొప్ప దేశం.. ప్రజాస్వామ్య దేశం.. భారత్ కూడా అంతరిక్ష యాత్ర చేపట్టడానికి ప్రయత్నిస్తోంది.. ఆ కార్యక్రమంలో భాగం కావడానికి.. సాయం చేయడానికి ఇష్టపడుతున్నట్లు వెల్లడించారు.

# మహాత్మా గాంధీ మునిమనవడికి సుప్రీంకోర్టులో షాక్

“ప్రస్తుత పరిస్థితుల్లో జోక్యం చేసుకోవడానికి మాకు ఎటువంటి సహేతుకత కనిపించడం లేదు” అని పేర్కొంది. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో గల సబర్మతి ఆశ్రమాన్ని రూ.1200 కోట్లతో అభివృద్ధి చేయాలనే ప్రభుత్వ ప్రతిపాదనను గుజరాత్ హైకోర్టు గతంలో సమర్థించింది. దీనిని వ్యతిరేకిస్తూ తుషార్ గాంధీ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. “మీరు మీ భావోద్వేగాలను ఈ అంశంతో ముడిపెట్టకూడదు. మనం ముందుకు సాగుతున్నాము, దేశం కూడా అభివృద్ధి చెందుతోంది. ఇలాంటి విషయాలను వేరే కోణంలో చూడాలి” అని కోర్టు తుషార్ గాంధీకి సూచించింది. అన్ని అంశాలను పరిశీలించిన తర్వాతే తాము ఈ నిర్ణయానికి వచ్చామని, ఇందులో అభ్యంతరం చెప్పడానికి ఏమీ లేదని కోర్టు స్పష్టం చేసింది.

# రేపు పార్లమెంట్‌లో వక్ఫ్ బిల్లును ప్రవేశపెడతాం

అక్షర విజేత, న్యూఢిల్లీ

రేపు పార్లమెంట్‌లో వక్ఫ్ బిల్లును ప్రవేశపెడతామని కేంద్ర పార్లమెంట్ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు తెలియజేశారు. మేము ప్రతి అంశంపై చర్చను కోరుకుంటున్నామని, ప్రతి పార్టీకి అభిప్రాయం తెలియజేసే హక్కు ఉందని కేంద్ర పార్లమెంట్ వ్యవహారాల మంత్రి పేర్కొన్నారు. వక్ఫ్ బిల్లుపై సభలో చర్చకు సమయం ఇస్తామని, క్వశ్చన్ హావర్ తర్వాత 8గంటల పాటు బిల్లుపై సమాలోచనలు చేద్దామని కేంద్రమంత్రి చెప్పారు. చర్చ తర్వాతనే వక్ఫ్ బిల్లుకు సభ ఆమోదం లభిస్తుందన్నారు. ఒకే వేళ ప్రతిపక్షాలు బిల్లుపై చర్చలో పాల్గొన్నకుంటే ప్రభుత్వం చేసేందేమి లేదని కిరణ్ రిజిజు స్పష్టం చేశారు. వక్ఫ్ బిల్లు రేపు ప్రవేశపెట్టబోతున్నట్లు బీఏసీలో చర్చించామని, ఈలోపే విపక్షాలు సమావేశం నుంచి వెళ్లిపోయ్యాయని కిరణ్ రిజిజు తెలిపారు. మరోవైపు వక్ఫ్ బిల్లుకు కేంద్రం ప్రతిపాదించిన సవరణలపై వ్యతిరేకత రోజురోజుకు పెరిగిపోతుంది. ఇప్పటికే దేశంలోని పలు రాజకీయా పార్టీలు బహిరంగానే ఈ బిల్లును వ్యతిరేకిస్తున్నాయి. పార్లమెంటులో ప్రవేశపెట్టబోయే ఈ వక్ఫ్ బిల్లును ఖచ్చితంగా అడ్డుకుంటామని ఆయా పార్టీల అధినేతలు కేంద్రాన్ని ముందుగానే హెచ్చరిస్తున్నారు. తమిళనాడు, కర్నాటక, కేరళ, తెలంగాణ ఆయా రాష్ట్రాల అసెంబ్లీలో వక్ఫ్ బిల్లుకు కేంద్రం ప్రతిపాదించిన సవరణలను వ్యతిరేకిస్తూ తీర్మానాలు చేశాయి. ఆర్జేడీ, ఎస్పీ పార్టీలు కూడా వక్ఫ్ బిల్లును వ్యతిరేకించాయి.

# ద్వైపాక్షిక సంబంధాలపై చిలీ అధ్యక్షుడితో ప్రధాని మోడీ చర్చలు

ఈ సందర్భంగా ‘చిలీ మంత్రులు, పార్లమెంటు సభ్యుల బృందం ఈరోజు ఢిల్లీలోని మహాత్మాగాంధీ గౌరవార్థం నిర్మించిన రాజ్‌ఘాట్ వద్ద చేరుకుని ఆయనకు నివాళులర్పించాము. భారతదేశం ఆయన వారసత్వాన్ని గుర్తుచేస్తుంది. ఈ సందర్భంగా మేము ఉమ్మడి ఆసక్తులను పంచుకోవడమే కాదు.. మా ప్రజల భవిష్యత్తు కోసం గొప్ప అవకాశాలనే కాదు.. ప్రాథమిక విలువలను పంచుకున్నాము’ అని ఫాంట్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు.

# హెచ్‌సీఏ, సన్‌రైజర్స్ వివాదం విచారణ షురూ



సమగ్ర విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని విజిలెన్స్ అధికారులను ఆదేశించారు. సీఎం ఆదేశాల మేరకు విజిలెన్స్ అధికారులు ఈ వివాదంలో నిజనిజాలు రాబట్టేందుకు ఈరోజు ఉప్పల్ స్టేడియానికి వెళ్లారు. విజిలెన్స్ చీఫ్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి నేతృత్వంలో విచారణ కొనసాగుతోంది. హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్మోహనరావు, మైదానం సిబ్బందిని అధికారులు విచారిస్తున్నారు. టికెట్ల విక్రయం, పాస్‌ల జారీ తదితర విషయాలను అధికారులు వారిని అడిగి తెలుసుకుంటున్నారు. కాగా, గతంలోనూ హెచ్‌సీఏలో అక్రమాలు జరుగుతున్నాయంటూ భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి ఫిర్యాదు మేరకు ఉప్పల్ స్టేడియంలో తనిఖీలు జరిగిన విషయం తెలిసిందే.

# కుప్ప కూలిన స్టాక్ మార్కెట్

అక్షర విజేత,ముంబై




కొత్త ఆర్థిక సంవత్సరం తొలి రోజునే దేశీయ స్టాక్ మార్కెట్లు కుప్పకూలాయి. అమెరికా సుంకాల ఆందోళనలతో సెంటిమెంట్ దిబ్బతిన్నది. ఈ క్రమంలో పెద్ద ఎత్తున మార్కెట్లు పతనమవుతున్నాయి. ఈద్ సందర్భంగా సోమవారం మార్కెట్లు పని చేయని విషయం తెలిసిందే. మంగళవారం మార్కెట్లు నష్టాలతోనే మొదలయ్యాయి. ప్రారంభంలోనే సెన్సెక్స్ 639.13 పాయింట్లు తగ్గి.. 76,775.79 పాయింట్ల వద్ద ట్రేడయింది. నిఫ్టీ సైతం 180.25 పాయింట్లు తగ్గి 23,339.10 పాయింట్లకు చేరింది. ఇక షేర్ మార్కెట్ ట్రేడింగ్ ముగిసే నాటికి నేడు సెన్సెక్స్ 1,307.26 పాయింట్లు నష్టపోయి 76,107.66 వద్ద ముగిసింది.దీంతో నేడు ఒక్క రోజే రూ.13 లక్షల సంపద ఆవిరైపోయింది. ఇక నిఫ్టీ 339.50 పాయింట్లు తగ్గి 23,179.85 పాయింట్ల ముగిసిందిఅమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతికార టారిఫ్‌లపై బుధవారం తుది నిర్ణయాన్ని ప్రకటించే అవకాశం ఉన్నది. ఈ క్రమంలో మార్కెట్లు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి.

అదే సమయంలో ఇన్ఫోసిస్, టీసీఎస్, బజాజ్ ఫైనాన్స్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, బజాజ్ ఫిన్‌సర్వ్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, మారుతీ సుజుకీ షేర్ల అమ్మకాలతో మార్కెట్‌పై మరింత ఒత్తిడి పెరిగింది. ఇక చమురు ధర పెరగడం కూడా ఓ కారణం. బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 1.51 శాతం పెరిగి 74.74 డాలర్లకు చేరుకుంది. భారత్ చమురు దిగుమతులపై ఆధారపతుండడగా.. చమురు ధరల పెరుగుదల మార్కెట్ల సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. ప్రస్తుతం మార్కెట్‌లో బజాజ్ ఫైనాన్స్ సర్వీస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఇన్ఫోసిస్, హిందాల్కో, హెచ్‌సీఎల్, యాక్సిస్ బ్యాంక్, టైటాన్ కంపెనీ, శ్రీరామ్ ఫైనాన్స్, టీసీఎస్ నష్టాల్లో కొనసాగుతుండగా.. ఇండస్‌ఇండ్ బ్యాంక్, ట్రెంట్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, సిప్లా, డాక్టర్ రెడ్డీస్, బజాజ్ ఆటో, ఓఎన్‌జీసీ, అదానీ ఎంటర్‌ప్రైజెస్ లాభాల్లో కొనసాగాయి.

# హెచ్‌సియులో ఇంచు భూమి కూడా గుంజుకోలేదు



హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి కేటాయించిన 534.28 ఎకరాల భూమిని 2004 ఫిబ్రవరి 03న రెవిన్యూ అధికారులకు అప్పగించగా, వారు గోపన్‌పల్లి గ్రామంలోని సర్వే నెంబర్ 36లో 191.36ఎకరాలు సర్వేనెంబర్ 37లో 205.20ఎకరాలను హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి అప్పగించి భూ బదలాయింపు చేసుకున్నారని తెలిపారు.

భూ బదలాయింపు జరిగిన తర్వాత అప్పటి ప్రభుత్వం కంచ గచ్చిబౌలిలోని సర్వే నెంబర్ 25లో ఉన్న 400ఎకరాల భూమిని బిల్లీ రావు ప్రాతినిథ్యం వహించిన ఐఎంజి ఫ్లోరిడాకు చెందిన ఐఎంజి భారత్ అనే క్రీడా నిర్వహణ సంస్థకు కేటాయించారని, ప్రభుత్వం ఒప్పందం మేరకు ఆ భూమిలో ఎలాంటి కార్యకలాపాలు చేపట్టకపోవడంతో రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ప్రజా శ్రేయస్సుకు వ్యతిరేకంగా కోట్లాది విలువైన 400 ఎకరాల భూమిని ఐఎంజి భారత్ కు కేటాయించడాన్ని రద్దు చేశారని తెలిపారు.అప్పటి ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయాన్ని ఐఎంజి భారత్ సవాల్ చేస్తూ హైకోర్టులో %బ్లూ చీ% 24781 ద్వారా రిట్ పిటిషన్ దాఖలు చేశారని చెప్పారు. ఐఎంజి భారత్ వేసిన రిట్ పిటిషన్ పై అప్పటి ముఖ్యమంత్రులు రాజశేఖర్ రెడ్డి, రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డిలు న్యాయస్థానంలో అడ్వకేట్లు నియామకం చేసి ప్రభుత్వపరంగా వాదనలు వినిపించారని వివరించారు.మన వనరులు మనకే కావాలని, అస్తిత్వం, ఆత్మగౌరవం కోసం దశాబ్దాలుగా పోరాటం చేసి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన గత పాలకులు ప్రైవేటు వ్యక్తి చేతుల్లో ఉన్న ఈ భూమిని ప్రభుత్వానికి తీసుకువచ్చే విషయాన్ని పట్టించుకోకపోగా గాలికి వదిలేశారని విమర్శించారు.కోట్లాది విలువైన ఈ భూమి ప్రైవేటు వ్యక్తి చేతుల్లోనే ఉంటే%ౠ% మరో రకంగా గత పాలకులు వారి చేతుల్లోకి తెచ్చుకోవాలనే కుట్రతోనే న్యాయస్థానంలో గట్టిగా కొట్లాడలేదన్నారు. ప్రైవేట్ వ్యక్తి చేతుల్లో ఉన్న 400 ఎకరాల భూమి రాష్ట్ర సంపద, ప్రజల ఆస్తిగా భావించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సహా యావత్తు మంత్రి మండలి కూర్చొని చర్చించామన్నారు.ఎట్టి పరిస్థితిలో ఈ భూమి ప్రైవేటు వ్యక్తి చేతుల్లోకి పోనివ్వకుండా ప్రజలకు సంపద సృష్టించే ఆస్తిగా ఇవ్వాలని నిర్ణయం తీసుకొని న్యాయవాదులను నియామకం చేసి న్యాయస్థానంలో కొట్లాడి వేల కోట్ల విలువైన భూమిని రాష్ట్రానికి తీసుకొచ్చామని ఇది ప్రజల విజయమని అన్నారు.ప్రైవేట్ వ్యక్తి చేతుల్లో అన్యాక్రాంతమైన వేల కోట్ల విలువైన భూమిని కాపాడి ప్రజలకు ఆస్తిగా ఇచ్చిన ప్రజా ప్రభుత్వాన్ని శభాష్ అని ప్రశంసించాల్సిన ప్రతిపక్షాలు విమర్శించడం విడ్డూరంగా ఉందని అన్నారు. గత పాలకుల మాదిరిగా ప్రజా ప్రభుత్వం స్పందించకుంటే వేలాది కోట్ల విలువైన 400 ఎకరాల భూమి ప్రైవేట్ వ్యక్తి చేతుల్లో అన్యాక్రాంతం అయ్యి ఉండేది కాదా అని వారిని ప్రశ్నించారు.ప్రైవేటు వ్యక్తి నుంచి తీసుకువచ్చిన భూమిని రాష్ట్ర ప్రజలకు ఆస్తిగా సృష్టించాలని, లక్షల మంది నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్న తాపత్రయంతో రెవెన్యూ శాఖ నుంచి టీజీఐఐసీకి అప్పగించామే తప్ప ఇందులో ఎవరికీ ఎలాంటి వ్యక్తిగత స్వార్థం లేదన్నారు.ఆనాటి కాంగ్రెస్ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి హైటెక్ సిటీ లో ఫేస్ 1, ఫేస్ 2కి పునాదులు వేయడం వల్లనే హైదరాబాద్ గ్లోబల్ సిటీగా మారడం వల్ల అనేక ఐటీ సంస్థలు నగరానికి వచ్చి కంపనీలు పెట్టడం వల్ల లక్షల మంది యువతకు ఉద్యోగాలు దొరికాయని తద్వారా హైదరాబాద్ మహానగరం అభివృద్ధి చెందిందన్నారు.అదే తరహాలో కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల్లో సంపద సృష్టించడం యువతీ యువకులకు ఉద్యోగాలు కల్పించాలన్న ఆలోచనతో దాని అభివృద్ధి చేస్తున్నామే తప్ప ఇందులో ప్రభుత్వానికి ఎలాంటి స్వార్థం లేదని వివరించారు. టీజీఐఐసీ తయారు చేసిన డ్రాఫ్ట్ లేఔట్ లో ఈ భూముల్లో ఉన్న న్యాచురల్ రాక్ ఫార్మేషన్స్, దాని లో భాగంగా మష్రూమ్ రాక్ ను కాపాడడానికి ప్రత్యేక చర్యలు గైకొనడంలో భాగంగా ఈ ప్రాంతాలను లే అవుట్ నుండి మినహాయించామని చెప్పారు.పొల్యూషన్ ఫ్రీ నగరంగా హైదరాబాద్ ఉండాలని పర్యావరణ సమతుల్యతను కాపాడటానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వివరించారు. ప్రైవేటు వ్యక్తి చేతుల్లో అన్యాక్రాంతం కాకుండా పోరాటం చేసి కాపాడిన ఈ భూమిని ప్రజలకు ఆస్తిగా ఇవ్వడానికి ప్రజా ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాన్ని కొన్ని రాజకీయ పార్టీలు వారి మీడియా సంస్థల ద్వారా సోషల్ మీడియా ద్వారా పెద్ద ఎత్తున చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రజలు అర్థం చేసుకొని తిప్పి కొట్టాలని విజ్ఞప్తి చేశారు.కొంతమంది వ్యక్తుల ప్రయోజనాల కోసం రాష్ట్ర సంపదను తాకట్టు పెట్టమని ప్రజల ఆస్తిని వారి చేతుల్లోకి పోనివ్వమన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీతో తనకు వ్యక్తిగతంగా బాండింగ్ ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ మరింత అభివృద్ధి చెందాలని అందుకు కావలసిన సహకారం రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని, అక్కడ చదివిన ప్రతి విద్యార్థికి బయటకు రాగానే ఉద్యోగాలు రావాలని, మంచి భవిష్యత్తు ఉండాలని మా ప్రభుత్వం కోరుకుంటుందని చెప్పారు.

# పివి నర్సింహారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన పి వి కూతురు

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :



హైదరాబాద్ రంగా రెడ్డి మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ, భారత దేశ మాజీ ప్రధాని పీవీ నరసింహ రావు కూతురు పీవీ సురభివాణి మంగళవారం బాసర సరస్వతీ అమ్మ వారి దర్శనానికి వెళ్లి తిరిగి వస్తూ మార్గమధ్యలో నిజామాబాదు రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ నివాసానికి బాజిరెడ్డిగోవర్ధన్ ను మర్యాదపూర్వకంగాకలిసి మాట్లాడారు. ఈసందర్భంగా సురభి వాణిని ఆయన శాలువతో సత్కరించిన తరువాత బోర్గం (పి) చౌరస్తాలో గల పీవీ నరసింహారావు విగ్రహానికి పూల మాలవేసి ఘనంగా నివాళ్ళర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ నూడా చైర్మన్, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు ఈగ సంజీవ్ రెడ్డి , బ్రాహ్మణ సంఘ సభ్యులు కంజర్కర్ భూపతిరావ్, లక్ష్మి నారాయణ, భరద్వాజ్ (జాగృతి రాష్ట్ర కార్యదర్శి ), మదన్ దీక్షితులు, రమేష్ కులకర్ణి, అశోక్ కులకర్ణి , జయంత్ రావు, విశ్వనాథ్ , పుష్పాకర్ రావు, మిలింద్, బీ అర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పాములపర్తి ఎల్లమ్మ తల్లి దేవాలయం వద్ద అన్నప్రసాద కార్యక్రమం

– అన్నప్రసాద దాత తాడూరి కవిత సుధాకర్ గౌడ్ దంపతులు



అక్షర విజేత గజ్వేల్:

సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామంలో మంగళవారం రోజు తాడూరి కవిత సుధాకర్ గౌడ్ దంపతుల ఆధ్వర్యంలో ఎల్లమ్మ తల్లికి కుంకుమార్చన నిర్వహించడం జరిగింది.అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసి,అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులు,మాజీ సర్పంచ్ తిరుమల్ రెడ్డి,తాండ కనకయ్య గౌడ్, బంధుమిత్రులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆగిపోయిన బస్సు ... అవస్థలు పడ్డ ప్రయాణికులు



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి**

వికారాబాద్ డిపోకు చెందిన పరిగి వెళ్లే బస్సు సాంకేతిక లోపంతో కలెక్టరేట్ దగ్గర మంగళవారం ఉదయం ఆగిపోయింది. కండక్టర్ ప్రయాణికులను కిందికి దించివేసింది. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆర్టీసీ అధికారులపై ప్రయాణికులు మండిపడుతున్నారు. వికారాబాద్ డిపోకు వచ్చిన కొత్త బస్సులను ఇతర డిపోలకు పంపి వికారాబాద్ డిపోలో మాత్రం పాత బస్సులతోని కాలం వెళ్లదీస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వికారాబాద్ డిపోకు 16 కొత్త బస్సులను స్పీకర్ తెప్పించారు. కానీ ఆర్టీసీ అధికారులు కొత్త బస్సులను ఇతర డిపోలకు పంపించడం పట్ల ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. వికారాబాద్ డిపోలో నిత్యం సాంకేతిక లోపంతో బస్సులు ఆగిపోవడంతో ప్రయాణికులు ఇబ్బంది పడుతూ ఉన్నారు. ఉన్నత అధికారులు చొరవ తీసుకొని డొక్కు బస్సుల స్థానంలో నూతన బస్సులను తెప్పించాలని ప్రయాణికులు కోరుతున్నారు.



# శారీరకంగా దృఢంగా ఉంటేనే సంపూర్ణ ఆరోగ్యవంతులవుతారు



- జగిత్యాల ఎమ్మెల్యే డా:సంజయ్ కుమార్
- బాహ్య వ్యాయామశాల (ఓపెన్ జిమ్) ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే డా:సంజయ్ కుమార్



**అక్షర విజేత, రాయికల్:**

ప్రకృతిలో వచ్చే వాతావరణ మార్పులు, మారుతున్న కాలం దృష్ట్యా ప్రజలు శారీరకంగా దృఢత్వం పొందినప్పుడు, మానసిక ఉల్లాసం, దృఢత్వంగా ఉండగలరని అప్పుడే సంపూర్ణమైన ఆరోగ్యంవంతులు అవుతారని జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డా: ఎం. సంజయ్ కుమార్ అన్నారు.

రాయికల్ పట్టణంలోని జగిత్యాల రోడ్డులో సింగరేణి సంస్థ 9 లక్షల రూ:లతో ఏర్పాటుచేసిన "బాహ్య వ్యాయామశాలను (ఓపెన్ జిమ్)" మంగళవారం నాడు జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డా: ఎం. సంజయ్ కుమార్ ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మారుతున్న వాతావరణ కాలాన్ని బట్టి ప్రజలు శారీరకంగా దృఢత్వం పొందినప్పుడు మానసిక ఉల్లాసం, దృఢత్వం గా ఉండగలరని అప్పుడే ' సంపూర్ణమైనఆరోగ్యం' అన్నారు. ప్రజలు నిత్యం వ్యాయామం చేయటంతో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని వచ్చే రోగాలు రాకుండా ఉంటాయని మానసిక నిలకడగా ఉండగలుగుతూ సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటామన్నారు. రాయికల్ పురపాలక సంఘం మాజీ చైర్మన్ మోర హనుమాన్లు కు సింగరేణి సంస్థ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీధర్‌తో ఉన్న అనుబంధంతో "సింగరేణి సంస్థ సామాజిక బాధ్యత పథకం" కింద రాయికల్ పట్టణంలో ఓపెన్ జిమ్ మంచి ఆహ్లాదకరమైన ప్రదేశంలో చుట్టుపచ్చని చెట్ల మధ్య ఏర్పాటు చేయడం మాకు చాలా సంతోషంగా ఉందని, రాయికల్ పట్టణ విస్తీర్ణం దృష్ట్యా రాయికల్లో మరిన్ని వ్యాయామశాలలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ జిమ్ ఏర్పాటుకు కృషిచేసిన మాజీ మున్సిపల్ చైర్మన్ మోరహనుమాడ్ల ను అభినందిస్తూ ,సింగరేణి సంస్థ కు ఎమ్మెల్యే ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి మనోహర్ మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ సి.వి. ప్రసాద్, రాయికల్ పురపాలకసంఘం మాజీ చైర్మన్ మోరహనుమాన్లు, ప్రజాప్రతినిధులు,నాయకులు,మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రతి రేషన్ షాప్‌లో ప్రధానమంత్రి చిత్రపటాన్ని పెట్టాలి

**6 కిలోల బియ్యం లో 5కిలోల బియ్యం ఇచ్చేది మోదీ ప్రభుత్వం**
**బిజెపి పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొప్పుల రాజశేఖర్**



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్రంలో రేషన్ దుకాణాలలో ప్రతి ఒక్కరికి పంపిణీ చేసే ఆరు కిలోల బియ్యంలో ఐదు కిలోల బియ్యం నరేంద్ర మోడీ పంపిణీ చేస్తున్నారని బిజెపి పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొప్పుల రాజశేఖర్ అన్నారు. కేవలం ఒక కిలో మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందని, నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలుపుతూ ప్రతి ఒక్క రేషన్ దుకాణంలో నరేంద్ర మోడీ చిత్రపటాన్ని పెట్టి ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. మంగళవారం పూడుర్ మండలం లోని గొంగుపలి గ్రామాల్లో రేషన్ షాపు లో తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ ఫిలిమ్ సెన్సార్ బోర్డ్ మెంబర్ మల్లేష్ పటేల్, పూడూర్ మండల్ అధ్యక్షులు రాఘవేందర్, గొంగుపల్లి బూత్ అధ్యక్షులు మహేష్ , యూత్ వైస్ ప్రెసిడెంట్ శ్రీహరిచారి, బీజేపీ సీనియర్ నాయకులు సత్యనారాయణ, శక్తి కేంద్రం ఇంచార్జ్ సత్యన్న, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువ వికాసం పథకం దరఖాస్తును అందరూ సద్వినియోగం చేసుకోవాలి

**బిడిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు**



**అక్షర విజేత గజ్వేల్ :**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రాజీవ్ యువ వికాసం పథకాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని మంగళవారం రోజు గజ్వేల్ విలేఖరుల పత్రిక ప్రకటన ద్వారా దళిత బహుజన ఫ్రంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు అన్నారు. ఈ సందర్భంగా బ్యాగరి వేణు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన యువ వికాసం పథకం దరఖాస్తు తేదీ ఈ నెల 14 వరకు పెంచిందన్నారు. ఈ పథకాన్నికి ఎస్సీ,ఎస్టీ మైనార్టీ లు, ఓబీసీలు అందరూ దరఖాస్తు చేసుకోవాలని ఈ పథకంలో 75 స్కీం లు ఉన్నాయన్నారు. దరఖాస్తు చేసుకోవడానికి దరఖాస్తుదారునికి కావలసిన ధ్రువీకరణ పత్రాలు ఆధార్ కార్డ్, బ్యాంక్ ఖాతా బుక్,కులం ఆదాయం సర్టిఫికెట్, పాన్ కార్డ్, పాస్ ఫోటో,మీ ఫోన్ నెంబర్ తో మీ సేవలో అందరూ దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణ, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలోవ్యాధులు వచ్చిన వారికి వివిధ పరీక్షలు,టీకాలు, చికిత్సలు (వైద్యం) తక్షణమే అందించేందుకే "పల్లె దావఖానలు"

- జగిత్యాల ఎమ్మెల్యే డా :సంజయ్ కుమార్
- సన్న బియ్యం పంపిణీ ద్వారా నిరుపేదలకు నిజమైన ఆహార భద్రత
- మైతాపూర్ గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్



**అక్షర విజేత,రాయికల్:**

గ్రామాలలోనీ ప్రజలకు వివిధ రోగాలకు పరీక్షలు చేసి తక్షణమే వైద్యం అందించేందుకే అందుబాటులో తెలంగాణరాష్ట్ర ప్రభుత్వం ' పల్లె దావఖానాలను' ఏర్పాటు చేస్తుందని మైతాపూర్ గ్రామంలో జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ ఎం. సంజయ్ కుమార్ అన్నారు.రాయికల్ మండలం మైతాపూర్ గ్రామంలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ పథకం ద్వారా 20 లక్షల రూ:లతో నిర్మించిన పల్లె దావఖాన భవనాన్ని ప్రారంభించారు. అనంతరం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రేషన్ కార్డు వినియోగదారులకు ఉచిత సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించి తదుపరి సి ఆర్ ఆర్ ఎస్ సి సబ్ ప్లాన్ నిధులు 14 లక్షల రూ:ల వ్యయంతో సీ.సీ. రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన 1,05,000 విలువగల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. సభలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ నిరుపేదలకు ఉచితంగా సన్న బియ్యం అందించడమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, సన్న బియ్యం పంపిణీ ద్వారా నిరుపేదలకు నిజమైన ఆహారభద్రత అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉగాది పండగ నుండి నిరుపేదలకు సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తామని ఇచ్చిన హామీ నెరవేరిందన్నారు. జగిత్యాల నియోజకవర్గం లో 86000 కార్డులు 2 లక్షల మందికి 15 వేల క్వింటాళ్ల బియ్యం ఉపయోగం లో ఉన్నాయి. వ్యాధులు వచ్చిన తర్వాత కన్నా వ్యాధులు రాకుండా తగు జాగ్రత్తలు వైద్యుల సలహా మేరకు చికిత్సలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామంలో పిల్లలకు, పెద్దలకు వ్యాధులు, కాలాన్ని బట్టి వచ్చేఅంటూరోగాలకు వివిధ పరీక్షలు చేసి తగిన వైద్యం తక్షణమే అందించడం కొరకే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ' పల్లె దావకాఖ' లను ఏర్పాటు చేస్తుందని, వాటిని ప్రజల సద్వినియోగం చేసుకోవాలన్నారు. మన తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక పల్లె ధావకాఖా నా లు జగిత్యాల నియోజకవర్గానికి మంజూరు అయ్యాయని ఈ సందర్భంగా తెలియజేశారు. జగిత్యాల పట్టణంలో 30 కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. సన్న బియ్యం పంపిణీ పథకం ద్వారా రైతులు సన్న వడ్లు పండించడానికి ప్రోత్సాహకరంగా ఉంటుందని, సన్న వడ్లకు 500 రూ:ల బోనస్ ఇవ్వడంతో రైతులకు మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా సివిల్ సప్లై అధికారి జితేంద్ర ప్రసాద్, డిప్యూటీ డి. ఎం. హెచ్. ఓ. శ్రీనివాస్, ఆర్.ఎం.ఓ విజయరెడ్డి ,మెడికల్ ప్రోగ్రాం ఆఫీసర్ రవీందర్, ఎం. పి. ఓ సుష్మ పంచాయతీరాజ్ ఏ.ఈ సీ.వీ. ఆనంద్ ఫ్యాక్స్ చైర్మన్ మల్లారెడ్డి, రాయికల్ మాజీ మున్సిపల్ చైర్మన్ హనుమాన్లు, మాజీ ఏ.ఎం.సీ.చైర్మన్ రాజారెడ్డి, రాయికల్ మండల నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు అధికారులు, గ్రామప్రజలు పాల్గొన్నారు.





# మహిళల పిల్లల రక్షణకు పెద్దపీట

**మహిళలు మౌనం వీడితే విజయం సాధించినట్లే**
**మహిళలు మౌనం వీడి ధైర్యంగా పోలీసులకు ఫిర్యాదు చేయండి**
**సైబర్ నేరాల పట్ల కూడా అప్రమత్తంగా ఉండాలి**
**జిల్లాలోని హాట్స్పాట్ వద్ద షీటీమ్స్‌తో నిరంతరం నిఘా**



అక్షర విజేత సిద్ధిపేట

పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ మహిళలకు పిల్లలకునూతన చట్టాలు అండగా మరియు రక్షణగా నిలుస్తాయని తెలిపారు. నూతన చట్టాలలో నేరస్తులకు కఠిన శిక్షలు అమలు చేయడం జరుగుతుంది. మహిళలు బాలికల రక్షణ గురించి తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేకంగా షీటీమ్స్ ఏర్పాటు చేయడం జరిగింది. మహిళల, బాలబాలికల, విద్యార్థిని, విద్యార్థులకు, రక్షణగా నిలుస్తూ సేవలు అందించడం జరుగుతుంది, ఏదైనా ఫోన్ వస్తే వెంటనే సంఘటన స్థలానికి చేయుచున్నారు, గుర్తించిన హాట్స్పాట్ వద్ద మరింత నిఘా ఉంచడం జరుగుతుంది. హాట్స్పాట్స్ ప్రదేశాలలో సీ సీ కెమెరాలు పనితీరును ఎప్పటి కప్పుడు సమీక్షించాలని, పనిచేయకపోతే వెంటనే సంబంధిత పోలీస్ అధికారులకు రిపేర్ చేయాలని సూచించడం జరుగుతుంది.

తెలంగాణ రాష్ట్రంలో షీ టీమ్స్ ప్రత్యేక గుర్తింపు పొందిందని తెలిపారు. మహిళలు బాలికలు విద్యార్థినిలు షీటీమ్స్ సేవలు వినియోగించుకోవాలని సూచించారు.ఎల్లవేళలా అందుబాటు లో ఉండి సేవలు అందిస్తామని తెలిపారు.మహిళలు అత్య వసర పరిస్థితుల్లో డయల్-100 కు కాల్ చేసి తక్షణ పోలీస్ సహాయం పొందాలని సూచించారు.ఎవరైనా వేధించిన రోడ్డు పై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే 100 లేదా షీటీమ్ వాట్సప్ నెంబర్ 8712667434,సిద్దిపేట పోలీస్ కంట్రోల్ రూమ్ 87126671 00 ఫోన్ చేయాలని సూచించారు. ఫోక్ షో లైంగిక వేధింపుల కు గురైన మహిళలకు బాలికలకు భరోసానిస్తున్న సిద్ధిపేట భరోసా సెంటర్.మహిళలకు అండగా స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్.లైంగిక దాడులకు గురి అయిన బాధ్యతలకు భరోసా కల్పించడంతోపాటు వారికి భరోసా కేంద్రము స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ పూర్తి సహాయ సహకారాలను అందిస్తుంది. భరోసా సెంటర్ సేవల గురించి సంబంధిత బాధితులు భరోసా సెంటర్ నెంబర్ 08457-293098,డయల్ 100,నెంబర్ కు ఫోన్ చేసి సహాయ సహకారాలు పొందవచ్చని సూచించారు.

స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్లో గృహహింసకు వివిధ వేధింపులకు గురి అవుతున్న మహిళలు సంబంధించిన దరఖాస్తులు మార్చి నెలలో 24 ఫిర్యాదులు వచ్చాయి వాటి లో నుండి భార్యా భర్తలను మరియు కుటుంబ సభ్యులను పిలిపించి 21 కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగింది. ఎవరైనా మహిళలు గృహహింసకు మరియు కట్నం తదితర అంశాల గురించి వేధింపులకు గురి చేస్తే వెంటనే స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ 9494639498 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సూచించారు. మరియు స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ సేవలు వినియోగించుకోవాలని మహిళలకు సూచించారు.

## ఉపాధి హామీ కూలీలకు.. మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ



అక్షర విజేత, రాయికల్:

రాయికల్ మండలంలో వీరాపూర్ గ్రామ శివారులోని నల్లగుట్ట వద్ద కందకాల త్రవ్వే పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీలకు వేసవికాలం లో ఎండల తీవ్రత దృష్ట్యా భాజపా గ్రామ శాఖ అధ్యక్షులు డిండిగాల రాజేష్ గౌడ్ ఆధ్వర్యంలో సుమారు 150 మందికి మంగళవారం మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండ వేడిమి నుండి ఉపశమనం పొందడానికి తమవంతుగా మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఉదయం 7 గంటలకు కూలీలు పని ప్రదేశానికి చేరుకొని ఉపాధిహామీ సిబ్బంది ఇచ్చిన కొలతల ప్రకారం పనులు జీవనోపాధి కొరకు శ్రమిస్తున్నారని ప్రతి నెలవేతనం సరైన సమయానికి ప్రభుత్వం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ మహిళా మోర్చా అధ్యక్షురాలు జుంగోని లక్ష్మీ, గ్రామశాఖ ఉపాధ్యక్షులు మాద రాజేశం,ధనరేకుల మహేష్,డిండిగాల సాయికుమార్,కనికరపు శివకుమార్,ఏగోలకు సాయి,శనిగరపు నరేష్, శ్రీరాముల శ్రీనివాస్,శనిగరపు వినీత్,మోతె రోహిత్ తదితరులు పాల్గొన్నారు.



# వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్





అక్షర విజేత సిద్ధిపేట

మంత్రి మాట్లాడుతూ జిల్లాలో మొదటి వరి కొనుగోలుకేంద్రాన్నీ ప్రారంభించామనీ తెలిపారు. రాష్టం లో 8000 పై గా వరి కొనుగోలు కేంద్రలలో ప్రభుత్వమే నేరుగా పంట కొంటున్నాం. రైతులు ఉపయోగించే కోవాలనీ తెలిపారు. తేమ శాతం లో ఎటువంటి తేడా ఉండకూడదు డబ్బులకు ఇబ్బందులు కలగకుండా చూసుకుంటాం.ప్రభుత్వం రైతులకు అనేక ప్రయోజనాలు అనేక రకాలుగా ఆదుకుంటుంది వ్యవసాయ పనిముట్లు అందజేస్తున్నాం.మహిళా సంఘాల ద్వారా అనేక పథకాలు తీసుకొస్తున్నాం.మహిళా సంఘాలకే ఆర్టీసీ బస్సు అందించే కార్యక్రమం.ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక కొనసాగుతుంది. గ్రామస్తులు ఒక దగ్గర చర్చించి నిరుపేదలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి.అన్ని కేంద్రాల్లో స్వేచ్ఛ గా రైతులకు ఎలాంటి ఇబ్బందులు వేసవి కాలం దృష్టి లో ఉంచుకుని అన్ని సౌకర్యాలు ఉండేలా చూసుకోవాలని కేంద్ర సిబ్బందే తెలిపారు.గౌరవెల్లి రిజర్వాయర్ల కెనాల్ సైతం పూర్తీ చేసి నీరు అందించేందుకు అధికారులందరూ పని చేస్తున్నారని తెలిపారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 419 వరి ధాన్య కొను గోలు కేంద్రాలుప్రారంభిస్తున్నాం. దాదాపు 3 లక్షలమెట్రిక్ టన్నుల వరి ధాన్యం వస్తుందని అంచనావేశం. సెంటర్లలో ఏక్కడ ఎలాంటి ఇబ్బంది లు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నాం. అన్ని కేంద్రాలలో సన్న వడ్లు కొంటున్నాం.ప్రభుత్వ తరుపున వడ్లు మంచి ధరకు అమ్ముకోవాలని తెలిపారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తప్పకుండా తీసుకుంటారు అనే మెసేజ్ ను రైతులు మనసులో తీసుకెళ్ళి ఆత్మా ధైర్యం తో రైతులకు కేంద్రాలు రావాలని పిలుపునిచారు. కేంద్రాలలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా అధికారులు అందరూ మీకు అందుబాటులో ఉంటారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 16మందికి రూ.28,500/- వేల జరిమానా

అక్షర విజేత సిద్ధిపేట

సిద్ధిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం సిద్ధిపేట పట్టణంలో నర్సాపూర్ చౌరస్తా, ఎంపీడీవో ఆఫీస్ చౌరస్తా, చౌరస్తాలలో మరియు రాజీవ్ రహదారిపై వాహనాలు తనిఖీ చేయగా, 16 మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా మంగళవారం రోజు సిద్దిపేట స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ కాంతారావు,న్యాయమూర్తి ముందు హాజరుపరచగా విచారణ చేసి 16 మందికి ? 28,500/-వేల రూపాయల జరిమాన విధించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్, మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడవదని, మరియు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

## సన్న బియ్యం వచ్చింది! మామడ లో ప్రారంభించిన తహశీల్దార్



అక్షరవిజేత మామడ:

ప్రభుత్వం పేదలకోసం ప్రతీ నెల చౌకధరల దుకాణాల ద్వారా రేషన్ కార్డు లబ్ధిదారులకు ఉచితంగా అందించే బియ్యం పంపిణీ పథకం పక్కదారి పడుతున్న నేపథ్యం లో ఈసారి దొడ్డుబియ్యం స్థానం లో పోషకవిలువలు కలిగిన సన్నబియ్యం పంపిణీ పథకాన్ని ఉగాది కానుకగా ఏప్రిల్ నెల ఒకటవ తారీకు నుండి రాష్ట్రం లోని అన్ని జిల్లాల్లోని చౌకధరల దుకాణాల్లో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టింది.మండల కేంద్రం లోని రెండవ నెంబర్ రేషన్ షాపులో తహశీల్దార్ శ్రీనివాసరావు చేతులమీదుగా లాంఛనంగా ప్రారంభించి కార్డుదారుకు సరుకు అందజేయడం జరిగింది.కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షులు రంజిత్, రేషన్ డీలర్ మండల అధ్యక్షులు మౌలాన, నాయకులు హన్మగౌడ్, బాపయ్య, షరీఫ్, డిటి సంతోష్, ఆర్ఐ తేజస్విని, సీనియర్ అసిస్టెంట్ హుసేన్ మండల రేషన్ డీలర్లు, లబ్ధిదారులు ఉన్నారు.

# పేదోడి కంచంలో సన్న బువ్వ సీఎం రేవంత్ రెడ్డి కృషి

## మహేశ్వరం గ్రామంలో సన్న బియ్యం పథకం ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు





అక్షర విజేత మహేశ్వరం

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభిస్తున్న ఉచిత సన్న బియ్యం పథకం ప్రారంభోత్సవం కార్యక్రమం దిగ్విజయంగా రూపు దాల్చుకుంది,మహేశ్వరం నియోజవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచెన్న గారి లక్ష్మారెడ్డి, ఆదేశాల మేరకు ఉదయం 9 గంటల నుండి గ్రామాలలోలి కాంగ్రెస్ నాయకుల మధ్య ఈ సన్నబియ్యం పథకం ప్రారంభం కావడం జరిగింది,

ఈ కార్యక్రమంలో మహేశ్వరం గ్రామం అన్ని రేషన్ షాపులలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు బంగారుగళ్ల లాజర్,శివగంగా టెంపుల్ చైర్మన్ అల్లే కుమార్, ఒత్తుల రఘుపతి, ఇంద్రకంటి నరసింహ, కర్రోళ్ల రాములు, డైరెక్టర్ అలె బిక్షపతి, జావిద్, కటికల పరమేష్, గదగుటి జంగయ్య, స్వర్ణ గంటి సుభాష్, ఒత్తుల నారాయణ, ఒగ్గు శంకర్, ముచ్చంతల శ్రీను, గధగూటి నరేష్,అశోక్, ఏపూరి నరసింహ,తదితరులు పాల్గొన్నారు,




## సన్న బియ్యం పంపిణి కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు

అక్షర విజేత నందిపేట్ :



డొంకేశ్వమండల కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పేదలకు సన్నబియ్యాన్ని పంపిణీ కార్యక్రమం డోకేశ్వర్ మండల కేంద్రంలో ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు రేవంత్ రెడ్డి గారి చిత్రపటానికి ఉత్తంకుమార్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షుడు గుడిసెల భూమేష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ షురూ



అక్షర విజేత కృష్ణ

పేద ప్రజల ఆకలిని తీర్చేందుకు సిఎం రేవంత్ రెడ్డి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభించారని కృష్ణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజప్ప గౌడ ఉన్నారు. మంగళవారం కృష్ణ మండల పరిధిలోని హిందూపూర్ గ్రామంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి సన్న బియ్యం పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణ మండల కాంగ్రెస్ నాయకులు రాజప్ప గౌడ, హిందూపూర్ మాజీ సర్పంచ్, లక్ష్మీనారాయణ గౌడ్, హిందూపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శంకర్ గౌడ, డీలర్ శీను,%వీ% శంకర్,%ఎ% శంకర్,%దీ% బాబు, నాగరాజ, బసవరాజు, అనిల్, మహాదేవ్, తదితరులు పాల్గొన్నారు

# పేద ప్రజల ఆహార భద్రకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట



అక్షర విజేత సంగెం

మంగళవారం సంగెం మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకాన్ని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న తెల్ల రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు నేటి నుండి సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని అన్నారు.ప్రజల జీవన ప్రమానాలు పెంపొందించేందుకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పేద ప్రజల సంక్షేమం వారి ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.చారిత్రక పుట్టలలో నిలిచేది పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం అని, దీనిని మార్చే ధైర్యం రాబోయే ఏ ప్రభుత్వానికి లేదన్నారు.తెల్ల రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు సంబంధించి ప్రతి ఒక్కరికీ 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ ఇస్తున్నామని తెలిపారు.ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్న సన్న బియ్యం పథకాన్ని ఎన్నికల ముందు ఇచ్చిన మాట మేరకు రాష్ట్రవ్యాప్తంగా పంపిణీ చేస్తున్నామన్నారు.10 సంవత్సరాల పాలన చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వం సన్న బియ్యం ఇవ్వకుండా ప్రజలను మోసం చేసిందన్నారు.పేదలకు సన్న బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి .ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క. పౌరసరఫరాల శాఖ. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి. పరకాల నియోజకవర్గ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు



# 6వ సారి రక్తదానం చేసిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు




అక్షర విజేత, రాయికల్:

రాయికల్ మండలం లోని చెర్ల కొండాపూర్ గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న దొంగ జితేందర్ రెడ్డి తన ' 42' వ జన్మదిన సందర్భంగా జగిత్యాల జిల్లా కేంద్రంలో గల నేలవెల్లి బ్లడ్ బ్యాంకులో రక్తదానం చేశాడు. అనంతరం డి.జితేందర్ రెడ్డి మాట్లాడుతూ అత్యవసర వైద్యం కొరకు పేదలకు రక్తం అవసరం ఉన్నచో మానవతా దృక్పథంతో రక్తదానం చేయడం వల్ల వారిని ఆపదనుండి కాపాడిన వారం అవుతామని, గత 5 సంవత్సరాల నుండి నా జన్మదినం సందర్భంగా రక్తదానం చేస్తున్నానని తెలిపారు. రక్తదానం చేసిన జితేందర్ రెడ్డిని తెలంగాణయాదవ ఉద్యోగుల సంఘ రాష్ట్రశాఖ అధ్యక్షులు ప్రభుత్వ ఉపాధ్యాయుడు వేల్పుల స్వామి యాదవ్ అభినందించారు . జాతీయ భావాలు, క్రమశిక్షణ కలిగిన సామాజిక కార్యకర్త, ఆదర్శఉపాధ్యాయుడు జితేందర్ రెడ్డిని పలువురు ప్రశంసించారు .

# సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్





అక్షర విజేత సిద్ధిపేట

మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర మొత్తం 17263 చౌక ధరల దుకాణాలలో 2 లక్షల 91 వేల కుటుంబాలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం మొదలుపెట్టాం.రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఉగాది రోజున ప్రారంభించాం.రేషన్ షాప్ లలో సన్న బియ్యం పంపిణీ అనే ప్రక్రియ ఒక చారిత్రాత్మకమైనది. దేశం లో ఎక్కడా లేనటువంటి ఒక బృహత్ కార్యక్రమం ఇది. నిరుపేద ప్రజలు ఆరోగ్యంగా ఉంచడం కోసం మారుతున్న కాలానికి అనుగుణంగా నిరుపేదల సైతం సన్న బియ్యం తింటూ ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. మా ప్రభుత్వం మహిళా సంఘాలకు సంబంధించి కోటిమంది మహిళలను కోటీశ్వరు లను చేయడం కోసం ఎంతగానో కృషి చేస్తున్నాం.గ్యాస్ సంబంధించి 500 రూపాయలకే సిలిండర్ అందజేస్తున్నాం. ఆర్టిసి బస్సుల లో మహిళలు ఉచిత



ప్రయాణం అందజేస్తున్నాం.తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం ఏదైతే చెప్పాము ప్రతిదీ చెప్పింది చేస్తున్నా%శీ%. పెద్ద ఎత్తున రైతులకు రైతు రుణమాఫీ చేశాం. నిరుపేద ప్రజలందరూ ప్రభుత్వ ఆసుపత్రిలో కెళ్ళి అన్ని రకాల పరీక్షలు చేసుకోవాలని సూచించారు.అందరికీ ఉగాది శుభాకాంక్షలు సన్న బియ్యం తీసుకుంటున్న ప్రజలందరికీ అభినందనలు తెలియజేశారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 686 రేషన్ షాప్ లు సన్న బియ్యం అందించేందుకు అన్నిరకాల ఏర్పాట్లు చేసాం. నాణ్యత తో కూడిన సన్న బియ్యం తో అందించి ప్రజలందరూ ఆరోగ్యం గా ఉంచేందుకు కృషి చేస్తున్నాం.ఇదివరకే స్కూల్, గురుకులలో సన్నబియ్యం అందిస్తున్నాం.రైతులకు వద్ద సన్న బియ్యం కొనుగోలు మిల్లర్ లకు పంపించి సన్న బియ్యం తయారు చేసి వాటిని రేషన్ షాప్ ల ద్వారా రేషన్ కార్డు దారులకు అందిస్తున్నాం.ఎక్కడ ఎవ్వరికి ఇబ్బందికలగకుండా చూసుకోవడానికి అన్ని రకాలుగా పని చేస్తున్నాం.మన రాష్ట్రం లో గల సన్న బియ్యం నాణ్యత బాగా ఉంటుంది కావున వివిధ దేశాలు సైతం అడుగుతున్నాయి. రేషన్ కార్డులలో కొత్త రేషన్ కార్డులు అందించడం పాత రేషన్ కార్డులలో సభ్యులనుచేర్చడం మార్పిడి చెయ్యడంవంటి ప్రజాపాలన కార్యక్రమంలో అందజేసిన దరఖాస్తుదారులకు ఇపుడు సన్న బియ్యం తీసుకోబోతున్నారు.అలాగే పెండింగ్ లొ ఉన్నా అప్లికేషన్ లు సైతం అన్ని పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. ప్రజలందరూ ప్రజాపాలన సేవ కేంద్రాలను ఉపయోగిఎంచుకోవాలని తెలిపారు.రాజీవ్ యువ వికాసం పతకం కింది 50000 నుండి 4 లక్షల వరకూ సబ్సిడీ రుణాలు అందించబోతున్నాం. బిసి ఎస్సీ ఎస్టీ మైనారిటీ వారికి సువర్ణ అవకాశం అందరూ ఉపయోగించుకోవాలని సూచించారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి

## ఉచిత సన్న బియ్యం పథకం ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ కన్వీనర్ నందిగామ నరసింహ





అక్షర విజేత మహేశ్వరం

మహేశ్వరం మండలంలో అమీర్‌పేట్, మాణిక్యమ్మ గూడా చిన్న తుప్పుర, పోరండ్ల,దుబ్బచెర్ల,పెండ్యాల గ్రామపంచాయతీలలో సన్న బియ్యం పథకం ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభిస్తున్న ఉచిత సన్న బియ్యం పథకం ప్రారంభోత్సవం కార్యక్రమం దిగ్విజయంగా రూపు దాల్చుకుంది,మహేశ్వరం నియోజవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచెన్న గారి లక్ష్మారెడ్డి, ఆదేశాల మేరకు ఉదయం 9 గంటల నుండి గ్రామాలలో కాంగ్రెస్ నాయకుల మధ్య ఈ సన్నబియ్యం పథకం ప్రారంభం కావడం జరిగింది,

ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహేశ్వరం నియోజకవర్గం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య, మరియు ,మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆవుల యాదయ్యఅమీర్‌పెట్ గ్రామ మాజీ సెక్రెటరీ గుండమోని అంజయ్య,అమీర్పేట్ గ్రామ ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు ఆవుల రఘుపతి,

అమీర్పేట్ గ్రామ శాఖ అధ్యక్షులు ఏ, రాజేందర్,అమీర్పేట గ్రామ జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ చైర్మన్ గోల్కొండ శ్రీనివాస్,అమీర్పేట గ్రామ ఎస్సిసిఎల్ అధ్యక్షులు ఎన్, బాలరాజు, అమీర్పేట్ గ్రామ మాజీ వార్డ్ మెంబర్ సభ్యులు కడల భాస్కర్, మరియు,మహేశ్వరం నియోజకవర్గం సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్ర చంద్రమోహన్, గ్రామ పెద్దలు ,మాజీ సర్పంచ్ ఉప సర్పంచ్

మాజీ ఎంపీటీసీ సభ్యులురేషన్ డీలర్లు, గ్రామస్తులు వివిధ హోదాలో ఉన్న నాయకులు,అమీర్‌పెట్ గ్రామ యూత్ కాంగ్రెస్ నాయకులు సిహెచ్ బాలకృష్ణ,, ఎర్ర నవీన్ కుమార్, తదితరులు కార్యక్రమంలో పాల్గొనరు.

# గోటి తలంబ్రాలను సీతారామ కల్యాణానికి సమర్పిస్తే పుణ్యఫలం



అక్షర విజేత గరిడేపల్లి

ఏప్రిల్ 6 తేదీన జరగబోయే శ్రీ సీతారాముల కళ్యాణానికి గోటి తలంబ్రాలు సమర్పిస్తే పుణ్యఫలం దక్కుతుందని మాజీ జెడ్పిటీసి, రామాలయం చైర్మన్ పెండెం శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మండల కేంద్రమైన గరిడేపల్లి లో కోదండ రామాలయంలో గోటి తలంబ్రాలు ఒలిసే కార్యక్రమంలో మంగళవారం ఆయన పాల్గొన్నారు. గత 15 రోజులుగా రామాలయాల్లో మహిళలు వరి ధాన్యాన్ని గోటితో వలసి సహజ సిద్ధంగా తలంబ్రాలను చేస్తూ స్వామివారి సేవలో తరిస్తున్నారు. జగత్ కల్యాణంలో అతి పవిత్రంగా భావించి గోటి తలంబ్రాలను తమ పంట పొలాల్లో పండించిన వరి ధాన్యాన్ని గోటితో వలసి గోటి తలంబ్రాలను సీతారామ కళ్యాణానికి సిద్ధం చేస్తున్నారు. .ఈ కార్యక్రమంలో రాగిరెడ్డి లీల బండ మంగమ్మ బొంత నాగమ్మ ధనమ్మ సాయమ్మ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పేదవాళ్ల పట్ల ఎల్లవేళలా అండగా కాంగ్రెస్ ప్రభుత్వం



- రాష్ట్ర ప్రజలకు మరిన్ని సంక్షేమ పథకాలు అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుంది
- సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం
- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాండ కనకయ్య గౌడ్,
- జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బబ్బురి మల్లేశం గౌడ్,
- మండల ఉపాధ్యక్షుడు ర్యాకం యాదగిరి



**అక్షర విజేత గజ్వేల్:**

సిద్దిపేట జిల్లా మర్కూక్ మండల కేంద్రంలో పాములపర్తి , చేబర్తి నరసన్నపేట గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏప్రిల్ ఒకటవ తేదీ నుండి రేషన్ షాపుల్లో పంపిణీ చేయనున్న సన్నబియ్యం కార్యక్రమాన్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాండ కనకయ్య గౌడ్,సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బబ్బురి మల్లేశం గౌడ్, పాములపర్తి మాజీ సర్పంచ్ తిరుమల్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు ర్యాకం యాదగిరి కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు. మండల కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి అనంతరం గ్రామస్తులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాండ కనకయ్య గౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బబ్బురి మల్లేశం గౌడ్,ఉపాధ్యక్షుడు ర్యాకం యాదగిరి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు దశలవారీగా నెరవేరుస్తున్నారని అందులో భాగంగానే నేడు రేషన్ షాపుల ద్వారా ప్రజలకు సన్న బియ్యం అందజేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని అన్నారు. దేశంలోనే ఇది ఒక చారిత్రాత్మక నిర్ణయం అని పేదవాళ్ల పట్ల ఎల్లవేళలా కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్ర ప్రజలకు మరిన్ని సంక్షేమ పథకాలు అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో మర్కూక్ గ్రామ కాంగ్రెస్ పార్టీఅధ్యక్షులు జితేందర్ రెడ్డి, నరసన్నపేట గ్రామ కాంగ్రెస్ పార్టీఅధ్యక్షులు తిరుపతి రెడ్డి, రేషన్ డీలర్ సంజీవులు, బాబు, మచిరెడ్డి పద్మ, బబ్బురి అనిల్, అరవింద్, నర్సింలు, రఘుపతి, యాదగిరి, బాల నరసయ్య చంద్రం, సతీష్, తాజా మాజీ సర్పంచ్ మాధవి రాజిరెడ్డి,కిష్టారెడ్డి, శేషి, శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.

# గ్రామ గ్రామాన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం



**అక్షరా విజేత గరిడేపల్లి**

గరిడేపల్లి మండలంలోని అన్ని రేషన్ షాపుల్లో సన్న బియ్యం కార్యక్రమాన్ని గరిడేపల్లి ఎమ్మార్వో బండ కవిత ప్రారంభించారు గరిడేపల్లి లోని అన్ని రేషన్ షాపుల్లో మండల తాసిల్దార్ బండ కవిత స కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్ రెడ్డి .మాజీ ఎంపీపీ పెండెం సుజాత శ్రీనివాస్. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అధ్యక్షులు అంజన్ రెడ్డి మాట్లాడుతూకాంగ్రెస్ ప్రభుత్వం దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా దేశానికి దిక్సూచిగా తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన పేదవాడికి సన్న బియ్యం పథకం లో భాగంగా ఈరోజు షాపుల వద్ద ప్రజల హర్షాతిరేకాల మధ్య వారి ఆనందానికి సంతోషపడుతున్నామని వారు ఆన్నారు .ఇది చరిత్రలో తిరుగులేని పథకమని కీర్తించారు కీత వారి గూడెం గడ్డిపల్లి రాయినిగూడెం కాల్వపల్లి పొనుగోడు కల్మలచెరువు సర్వారం తదితర గ్రామాలలో స్థానిక మాజీ సర్పంచులు గ్రామ శాఖ అధ్యక్షులు ఎంతో ఆనంద ఉత్సవాల మధ్య ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు ప్రతి పేదవారు ప్రతి రేషన్ షాపుల ముందు పండగ వాతావరణంలా నెలకొంది.తాజా మాజీ సర్పంచులు మూలకొండ సీతారామరెడ్డి .సుందరి నాగేశ్వరరావు. ఎస్.కె చాంద్ కటికం రమేష్ అన్ని గ్రామాల ప్రజలు వచ్చి రేషన్ బియ్యం తీసుకెళ్తున్నారు.



# అంబటిపల్లిలో శ్రీపాద స్మారక జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నీ ప్రారంభోచ్ఛావం

**యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, మాజీ సర్పంచ్ ఎరవెల్లి విలాస్ రావు ఆధ్వర్యంలో**





**అక్షర విజేత, మహాదేవపూర్:**

భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం అంబట్ పల్లి గ్రామములో స్వర్గీయ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిళ్ళ శ్రీపాద రావు జ్ఞాపకర్థం జిల్లా స్థాయి వాలీ బాల్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది.ఈ టోర్నమెంట్ యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మాజీ సర్పంచ్ విలాస్ రావు ఆధ్వర్యంలో టోర్నమెంట్ ఏర్పాటు చేయడం జరిగింది. గతంలో అంబటిపల్లి గ్రామానికి సర్పంచి గా విధులు నిర్వహించిన ఎరవెల్లి విలాసరావు ఉత్తమ సర్పంచిగా మరియు ఉత్తమ గ్రామపంచాయతీగా గ్రామానికి పేరు తీసుకొచ్చి అవార్డులు పొందారు. ఎన్నో కార్యక్రమాలతో ఆయన సేవలు గణనీయం.ఈ టోర్నమెంట్ ప్రారంభోచ్చావనికీ ముఖ్య అతిధిగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు .జిల్లా నలుమూలల నుండి (40)టీం లు ఈ టోర్నమెంట్ లో పాల్గొన్నాయి.

ఈ టోర్నమెంట్ లో పాల్గొన్నా టీం సభ్యులకు విలాసరావు జార్సీలు స్పాన్సర్ చేయడం జరిగింది. అలాగే ఈ టోర్నమెంట్ లో పాల్గొన్నా టీం సభ్యులకు అన్నదానం కార్యక్రమము కూడా ఈ టోర్నమెంట్ నిర్వాహకులు ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమములో మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అగోతు సుగుణ మంథని డివిజన్ యువజనకాంగ్రెస్ అధ్యక్షులుచీమల సందీప్ మలహార్ మండలఅధ్యక్షులు బడితల రాజయ్య ఎస్సి సెల్ మండల అధ్యక్షులు లేతకారి రాజబాబు, మహిళా అధ్యక్షురాలు బందెల సత్తమ్మ,యువజన కాంగ్రెస్ సీనియర్ నాయకులు కట్కా%శీ% అశోక్, బ్లాక్ మైనార్టీ అధ్యక్షులు అశ్రర్, మండల మైనార్టీ అధ్యక్షులు ఇజ్జజ్, మాజీ కాళేశ్వరం దేవస్థాన చెర్మన్ వామన్ ,మండల ప్రధాన కార్యదర్శి చేకూర్తి శంకరయ్య,కాటారం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్, సీనియర్ నాయకులు వెన్నపురెడ్డి శ్రీనివాస్ రెడ్డి,వెంకట్ రెడ్డి, శ్రీశైలం,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఉచిత సన్న బియ్యం పథకం ప్రారంభించిన జడ్పిటిసి బొక్క జంగారెడ్డి



**అక్షర విజేత మహేశ్వరం**

మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం లో కెఎల్ఆర్, ఆదేశాల మేరకు లేమూర్,సరస్వతి గూడ గ్రామం లలో ముఖ్య అతిధిగా మాజీ జడ్పిటిసి బొక్క జంగారెడ్డి, ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద ప్రజల శ్రేయస్సు లక్ష్యం గా బడుగు బలహీన వర్గాల అభివృద్దె లక్ష్యం పని చెయ్యడం జరుగుతుంది అని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమం లో మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోరుప్రోల్ రాణా ప్రతాప్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ. ముల హన్మంత్ రెడ్డి,మహేశ్వరం మార్కెట్ కమిటీ డైరెక్టర్ కంబాల పల్లి విష్ణువర్ధన్ రెడ్డి,మాజీ సర్పంచ్ బుసరామోని యాదయ్య,సీనియర్ నాయకులు డిల్లి శ్రీధర్ ముదిరాజ్, గోపిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, గూడూరు మధుకర్ రెడ్డి మంచాల భాస్కర్,కంబాల పల్లి రాజి రెడ్డి,గంగరి దర్శన్, కాల్వ శ్రీనివాస్, అలవాలా మహేందర్ బుసరమోని మల్లేష్, కాల్వ వినోద్,కాషాంశెట్టి వెంకటేష్, గోల్కొండ సుధాకర్,కాల్వ వంశీ పుచ్చల విజేందర్, కాల్వ నర్సింహా గుల్వి బాబాయ్య,మహమ్మద్ రహీమ్, గుర్రం సత్తయ్య, గూడూరు రవీందర్ రెడ్డి,ఎడ్ల యాదయ్య. ఆంజనేయులు,పోలోజు కృష్ణా చారి ఎడ్ల బిక్షపతి పాల్గొనరు,





# ప్రజాపాలనలో ముందస్తు అరెస్టులా...

**నిర్బంధాన్ని ప్రయోగిస్తూ హక్కులు హరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం...**
**ఎస్ఎఫ్ఐ నాయకులను ముందస్తుగా అరెస్ట్ చేయటం సరికాదు...**
**మా పాలనలో నిర్బంధాలు ఉండవని ప్రగతి భవన్ కంచెలు**
**తీసివేసి ఇప్పుడు ప్రజల మీదనే నిర్బంధాన్ని ప్రయోగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం...**
**తక్షణమే అక్రమంగా అరెస్ట్ చేసిన వారిని విడుదల చేయాలి...**
**400 ఎకరాల భూమిని యూనివర్శిటీ పేరుతో రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వాలి...**
**ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్...**




**అక్షర విజేత, రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :**

ప్రజా పాలనలో నిర్బంధాలు ఉండవని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం నిర్బంధాన్ని ప్రయోగిస్తూ హక్కులను కాలరాస్తుందని ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ అన్నారు. ప్రజా పాలన అని చెప్పుకునే ఈ ప్రభుత్వం ఈ ప్రజా పాలనలో ముందస్తు అరెస్టులు చేయడం ఎంతవరకు సమంజసమని అన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ కి చెందిన 400 ఏకరాల భూములను వేలం వేయాలని తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా విద్యార్థులు పోరాడుతున్న క్రమంలో హెచ్.సి.యు. భూములను అమ్మేందుకు అక్కడి అడవులను చదును చేయాలనే పేరుతో బుల్డోజర్, జెసిబి లను దింపి చెట్లను తొలగించే కార్యక్రమం చేపట్టిందని మండిపడ్డారు. జెసిబి లను అడ్డుకున్న విద్యార్థి నాయకులను అక్రమంగా అరెస్టు చేసిందని, విద్యార్థులపై నిర్బంధాన్ని ప్రయోగించటం, పోలీసు బలగాలతో యూనివర్సిటీని నిర్బంధించటం వంటి సంఘటనలకు నిరసనగా శాంతియుత కార్యక్రమాలకు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపునిస్తే పోలీసులు అర్ధరాత్రి నుండి జిల్లాలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గుండెల్లి కళ్యాణ్ కుమార్, ఉపాధ్యక్షులు జాలపల్లి మనోజ్ కుమార్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు అరుణ్ కుమార్ ఇతర నాయకులను ముందస్తు అరెస్టు చేయటం సరికాదని అన్నారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ మాట్లాడుతూ మా పాలనలో నిర్బంధాలు ఉండవని అధికారంలో వచ్చిన వెంటనే ప్రగతి భవన్ కంచెలు తొలగించి ఇప్పుడు ఏకంగా ఇండ్లలోకి వెళ్ళి మరీ అరెస్టు చేయడాన్ని ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటి ఖండిస్తుందని, అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుందని అన్నారు. ఇటువంటి చర్యలతో విద్యార్థులు చేస్తున్న ఉద్యమాలను ఆపలేరని, ఈ అక్రమ అరెస్టులను ప్రజాస్వామ్యవాదులు, మేధావులు, విద్యార్థులు ఖండించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ కోరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు శివ, సాయి భరత్, నాయకులు రాహుల్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# పేదవారి కళ్ళలో ఆనందం చూడటమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్... నర్సింగపూర్‌లో ఉచిత సన్న బియ్యం పంపిణి ప్రారంభం

**అక్షర విజేత, చందుర్తి / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :**

పేదవారి కళ్ళలో ఆనందం చూడడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. మంగళవారం చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా పేద ప్రజలకు పంపిణీ చేస్తున్న ఉచిత సన్నబియ్యం పథకాన్ని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద ప్రజలకు అందించే దొడ్డు బియ్యానికి బదులు సన్నబియ్యం అందించాలని ఒక దృఢ సంకల్పంతో నర్సింగాపూర్ గ్రామంలో ప్రారంభించినట్లు తెలిపారు. గతంలో దొడ్డు బియ్యం మెత్తగా ఉంటుందని మధ్య దళారులకు అమ్మి వారు దానిని రీసైక్లింగ్ చేసి మళ్లీ మనకు అమ్మిన పరిస్థితి ఉండేదని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ పరిస్థితులని చూసి పేద ప్రజలందరికీ రేషన్ కార్డు పై దేశంలోనే మొట్ట మొదటిసారిగా తెలంగాణ రాష్ట్రంలో ఆరు కిలోల సన్నబియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. దేశంలో పేద ప్రజలకు ఉపయోగపడే ప్రతి ఒక్క పథకాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రారంభించేసిందని, ఉపాధి హామీ పథకాన్ని, గరీబి హటావో, ఇందిరమ్మ ఇల్లు, భూమి లేని వారికి పోడు భూములు, బ్యాంకుల జాతీయకరణ లాంటి అనేక







రాష్ట్రంలో మేనిఫెస్టోలో చెప్పకుండా ఈ పథకాన్ని అమలు చేయడం జరిగిందని తెలిపారు. నేడూ జిల్లాలో మొట్టమొదటి సరిగా నర్సింగాపూర్ గ్రామంలో అమలు చేయడం జరిగిందన్నారు. ఆనాడు ప్రజాపాలన పథకాన్ని కూడా మొట్టమొదలు

సంక్షేమ పథకాలను పేదవారి కోసం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేసిందన్నారు. పేదలకు ఉపయోగపడే ఎన్ని కార్యక్రమాలు తీసుకున్న వాటన్నింటినీ కేవలం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మాత్రమే ప్రారంభించిందని అన్నారు. ఆనాడు

స్వతంత్రం వచ్చిన తొలినాళ్లలో 15 వేల గ్రామాల్లో మాత్రమే కరెంటు సదుపాయం ఉండగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నేడు ప్రతి ఇంటికి కరెంటును అందించడం జరిగిందని తెలిపారు. రైతులను రాజుగా చేయాలని ఆనాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉచిత కరెంటు ప్రారంభించారని, ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించింది

కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. మన ప్రాంతంలో ఆనాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి మల్యాల ప్రాంతానికి తీసుకువచ్చి 1737 కోట్లతో శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు పనులను ప్రారంభించడం జరిగిందని, ఆనాటి నుండి గత పాలకులు మన ప్రాంత ప్రాజెక్టులను



పడవ పడేలా చేశారని, గతంలో రుద్రంగి, చందుర్తి, ఫజుల్ నగర్ ప్రాజెక్టులను 2009 పూర్వమే పూర్తి చేశామని తెలిపారు. మీ దీవెనల వల్ల ఎమ్మెల్యేగా గెలిచి ప్రభుత్వము వచ్చాక మళ్ళీ కలికోట సూరమ్మ చెరువు రిజర్వాయర్, మర్రిపల్లి రిజర్వాయర్ పనులను ముమ్మరంగా కొనసాగుతున్నయని, సనుగుల దగ్గర లచ్చపేట తండకు వెళ్లే కాలువ పనులు, ఎర్ర చెరువు పటేల్ చెరువు, అశిరెడ్డిపల్లి కొచ్చేరువుకు నీటిని తీసుకువచ్చే పనులు ప్రారంభించడం జరుగుతుందన్నారు. గతంలో రోడ్డు ఎక్కితే గాని రైతన్న కి నీటిని విడుదల చేసే పరిస్థితి ఉండేది కాదని, కానీ ప్రజా ప్రభుత్వంలో రైతు అడగక ముందే నీటిని విడుదల చేయడం జరుగుతుందన్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేయడం జరుగుతుందని ఇందులో భాగంగా మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ 10 లక్షల పెంపు, ఇందిరమ్మ ఇల్లు, రైతు రుణమాఫీ, 500 కి సిలిండర్, గల్ఫ్ లో మరణించిన కార్మికులకు ఐదు లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వడం జరుగుతుందన్నారు. వేములవాడ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లడానికి కృషి చేస్తున్నానని, మొన్నటి రోజున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇంచుమించు ఎనిమిది మంది మంత్రుల చేతుల మీదుగా 1000 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఒక సాహసోపేతమైన నిర్ణయం తీసుకొని బీసీ కులగణన చేసి బీసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం జరిగిందని అలాగే 30 సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న ఎస్సీ వర్గీకరణ చేయడం జరిగిందని ఈ రెండు చారిత్రాత్మక బిల్లులో భాగస్వామ్యం కావడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. రాజకీయంగా జన్మనిచ్చిన చందుర్తి మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని పేర్కొన్నారు.

## కొమురవెల్లిలో కొమ్మూరి రాకేష్ రెడ్డి జన్మదిన వేడుకలు



**అక్షర విజేత, కొమురవెల్లి:**

సిద్ధిపేట జిల్లా కొమురవెల్లి మండల కేంద్ర%శీ%లో మంగళవారం రోజు కొమురవెల్లి మండల అధ్యక్షుడు మహాదేవుని శ్రీనివాస్ ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జనగాం డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి తనయుడు యువ నాయకులు కొమ్మూరి రాకేష్ రెడ్డి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కాయిత శ్రీనాథ్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి సానాది భాస్కర్, మండల ఆర్గనైజర్ జంగని రవి, మండల కార్యదర్శి పంజాల మల్లేశం, ఐనాపూర్ మాజీ సర్పంచ్ చెరుకు రమణారెడ్డి, దేవస్థానం ధర్మకర్త వల్లాద్రి అంజి రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏర్పుల రాజు, మండల యూత్ కార్యదర్శి ఉప్పల వంశీ, కొమురవెల్లి గ్రామ శాఖ అధ్యక్షులు లింగంపల్లి కనకరాజు, రసూలాబాద్ గ్రామ శాఖ అధ్యక్షులు జనగాం శ్రీకాంత్, ఐనాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు మల్లం బాలయ్య, తపాస్పల్లి గ్రామ శాఖ అధ్యక్షులు పుట్ట నర్సింహులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సార్ల లింగం, లింగంపల్లి సుధాకర్, బొచ్చు ఎల్లయ్య యాదవ్, కొమురవెల్లి గ్రామ యూత్ అధ్యక్షులు గుండా మహేష్, యేనిశెట్టి కిరణ్, దువ్వల శ్రీనివాస్, దండు రమేష్, నర్సింహులు, పాల్గొన్నారు.

## సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు

**అక్షర విజేత,ఏర్గట్ల :**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ ఈ కార్యక్రమానికి ప్రారంభించిందని ప్రతి ఒక్కరూ సన్నబియ్యాన్ని తినాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈ పథకాన్ని ప్రారంభించారని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈరోజు నిజామాబాద్ జిల్లా ఏర్గట్ల మండల కేంద్రం లో గల రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో తాజా మాజీ జడ్పీటీసీ గుళ్ళే రాజేశ్వర్, సున్నపు అంజయ్య, రెండ్ల రమేష్, రొక్కేడ సంజీవ్, దొబ్బల రమేష్, నడ్పి పోశెట్టి, జంగల గంగారాం నవీన్, మొగులసాబ్, పాల్గొన్నారు

## రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ దేశంలోనే ప్రథమం

**అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పథకాల అమలు**
**రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**
**సిరిసిల్లలో సన్నబియ్యం పంపిణీని ప్రారంభించిన మంత్రి పొన్నం**





**అక్షర విజేత, రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :**

రాష్ట్రంలోని అన్ని రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ దేశంలోనే ప్రథమమని రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సన్న బియ్యం పథకాన్ని సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కొత్త బస్ స్టాండ్ వద్ద ఉన్న రేషన్ దుకాణంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బీ గితే తో కలిసి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులకు సన్న బియ్యాన్ని మంత్రి, విప్, కలెక్టర్, ఎస్పీ తదితరులతో కలిసి పంపిణీ చేశారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా మొట్టమొదటిసారిగా రాష్ట్రంలోని రేషన్ లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉగాది రోజున ప్రారంభించారని గుర్తు చేశారు. ఇచ్చిన హామీ మేరకు పథకాన్ని అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్రంలోని 17,263 రేషన్ దుకాణాల్లో రెండు లక్షల 91 కుటుంబాలకు సన్న బియ్యం పంపిణీ చేయనున్నామని తెలిపారు. ప్రతి లబ్ధిదారుడు సన్న బియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా వివిధ పథకాలు అమలు చేస్తుందని వివరించారు. దాదాపు 60 వేల ఉద్యోగాలను తమ ప్రభుత్వం భర్తీ చేసిందని గుర్తు చేశారు. మహిళల అందరికీ ఉచితంగా బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, రూ. 500 కే గ్యాస్ సిలిండర్ పంపిణీ చేస్తున్నామని గుర్తు చేశారు. మహిళా మణులను కోటీశ్వరులుగా చేయాలనే సదుద్దేశంతో ఇప్పటికే ఇందిరా మహిళా శక్తి కింద వివిధ యూనిట్లు ప్రారంభించామని తెలిపారు. అలాగే సోలార్ యూనిట్లు మహిళా సంఘాలకు బస్సులు పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. సన్న ధాన్యం పండించే రైతులకు క్వింటాల్ కు అదనంగా 500 అందజేస్తూ ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ఆర్టీసీకి నూతన బస్సులు అందజేస్తూ సంస్థ అభివృద్ధికి తోడ్పాటును అందజేస్తున్నామని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం సోషల్ ఎకనామిక్ సర్వేను ఇటీవల నిర్వహించిందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో బిల్లును ఆమోదించిందని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలోని నేత కార్మికులకు భరోసా కల్పిస్తూ గత బకాయిలను విడుదల చేసిందని, అలాగే యార్న్ బ్యాంకును ప్రారంభించిందని వారి సమస్యలను పరిష్కరిస్తూ ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. దాదాపు 20 వేల కోట్ల రూపాయల రైతుల రుణాలను ప్రభుత్వం మాఫీ చేసిందని వెల్లడించారు. త్వరలో పెన్షన్ పంపిణీ ఇతర కార్యక్రమాలను ప్రారంభించనున్నామని తెలిపారు. ఇచ్చిన ప్రతి హామీని రాష్ట్ర ప్రభుత్వం నెరవేరుస్తుందని ప్రకటించారు. జిల్లాలోని 345 రేషన్ దుకాణాల ద్వారా లక్ష 70 వేల రేషన్ కార్డుల లబ్ధిదారులకు

3275 మెట్రిక్ టన్నులు పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా లబ్ధిదారులందరికీ సన్న బియ్యం పంపిణీ చేస్తామని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. ఎక్కడ ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకుంటామని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ స్వరూప, అదరపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, సిరిసిల్ల ఆర్డీవో రాధాబాయి, జిల్లా పౌర సరఫరాల అధికారి వసంత లక్ష్మి, పౌర సరఫరాల మేనేజర్ రజిత తదితరులు పాల్గొన్నారు.





# రాజీవ్ యువ వికాసానికి దరఖాస్తుల ఆహ్వానం

- ఎంపీడీఓ, మున్సిపల్ కార్యాలయాల్లో అందుబాటులో దరఖాస్తు ఫారాలు...
- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా...
- ఆయా శాఖల అధికారులకు శిక్షణ...

**అక్షర విజేత, రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :**

జిల్లాలోని అర్హులైన వారి నుంచి రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. ఎస్సీ, బీసీ, మైనార్టీ వర్గాలు (ముస్లిం, క్రిస్టియన్, సిక్కు, బౌద్ద్, జైన్ మరియు పార్శి) లకు చెందిన నిరుద్యోగ యువత, ఇతరులకు ఉపాధి అవకాశాల ద్వారా ఆర్థిక పురోగతి పెంపొందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రకటించిందని తెలిపారు. ఈ మేరకు రాజీవ్ యువ వికాసం పై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో ఆయా శాఖల ఉన్నతాధికారులు, ఎంపీడీఓలు, తహసీల్దార్లు, బ్యాంకర్లతో మంగళవారం అవగాహన, శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా రాజీవ్ యువ వికాసం పథకంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా యువతకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో దాదాపు రూ. పదివేల కోట్లతో పథకానికి రూపకల్పన చేసిందని వెల్లడించారు. జిల్లాలోని అర్హులైన వారందరూ తమ పరిధిలోని ఎంపీడీవో కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాల్లో దరఖాస్తులు అందుబాటులో ఉంటాయని వాటికి కావాల్సిన పత్రాలు జత చేసి అందజేయాలని సూచించారు. తహసీల్దార్లు కులం, ఆదాయం సర్టిఫికెట్ల పంపిణీ పై ప్రత్యేక దృష్టి సారించి ఇబ్బందులు రాకుండా చూడాలని ఆదేశించారు. ఎంపీడీవో కార్యాలయాలు మున్సిపల్ కార్యాలయాల్లో హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేయాలని తెలిపారు. గడువులోగా వచ్చిన దరఖాస్తులను ఆన్లైన్ లో నమోదు చేసి మండల్ లెవెల్ కమిటీకి పంపిస్తారని వివరించారు. ఆ కమిటీ పూర్తిస్థాయిలో పరిశీలించిన తర్వాత జిల్లా కమిటీకి పంపిస్తారని వెల్లడించారు. అనంతరం అర్హులు ఎంపిక చేసుకున్న రుణాలకు సంబంధించిన శిక్షణను అందజేస్తారని తెలిపారు. అభ్యర్థులు, పూరించిన దరఖాస్తు ఫారమ్‌ను హార్డ్ కాపీ, అవసరమైన పత్రాలను జత పరిచి మండల ప్రజాపాలన సేవా కేంద్రం (గ్రామీణ ప్రాంతాలలో ఎంపీడీఓ కార్యాలయం) లేదా మున్సిపల్ కమిషనర్ (పట్టణ ప్రాంతాలు) లో సమర్పించాలని స్పష్టం చేశారు. మిగతా



వివరాలకు జిల్లా బీసీ, ఎస్సీ, మైనార్టీ సంక్షేమ కార్యాలయంలో సంప్రదించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీవో రాధాబాయ్, డీఆర్డీఓ శేషాద్రి, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# 31వ డివిజన్ లో అట్టహాసంగా సన్న బియ్యం పంపిణీ ప్రారంభం



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

నగరంలోని 31వ డివిజన్ లో నిరుపేద కుటుంబాలకు సన్న బియ్యం పంపిణి కార్యక్రమం డివిజన్ ఇంచార్జి కార్పొరేటర్ మునా వర్ అలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం పేదలందరికీ ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తోందని అన్నారు. తమ డివిజన్ ప్రజల పక్షాన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, ఎం ఐ ఎం పార్టీ అధ్యక్షులు, ఎంపీ అసదుద్దీన్ ఓ వై సి లకు కృతజ్ఞతలు తెలిపారు.





# ప్రజా పాలనా ! నియంత పాలనా !

## అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

**అక్షర విజేత నిజామాబాద్ ప్రతినిధి:**

కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములు 400 ఎకరాలను అమ్మకానికి పెట్టాడాన్ని నిరసిస్తూ బిజెపి ఎమ్మెల్యేలు ధన్ పాల్ సూర్యనారాయణ , పాయల్ శంకర్ హెచ్ సి యు భూముల పరిశీలనకు వెళ్తుండగా పోలీసులు ముందస్తు అరెస్ట్ చేయడంతో ఉద్రిక్త వాతావరణం చోటు చేసుకుంది. ప్రభుత్వ ఆస్తులను కాపాడవలసిన సిఎం రేవంత్ రెడ్డి బాధ్యతా రహితంగా వ్యవహరిస్తూ డబ్బుకోసం గుంట నక్కల వ్యవహారిస్తున్నారని, ఈరోజు సెంట్రల్ యూనివర్సిటీ భూములు, రేపు తెలంగాణను తాకట్టు పెట్టి ఇటలీకి పారిపోతారేమోనని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తీవ్రంగా విమర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములు 400 ఎకరాల అమ్మకాన్ని బిజెపి తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు.



యూనివర్సిటీ భూములు అమ్మొద్దని రియల్ ఎస్టేట్ వ్యాపారుల కబంధ హస్తలలో పెట్టొద్దని విద్యార్థులు, ప్రతిపక్షాలు నిరసనలు వ్యక్తం చేస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులపై లాఠీ ఛార్జ్ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. గత ప్రభుత్వం కెసిఆర్ కొకపేట ఆస్తుల తాకట్టు పెడితే రేవంత్ కెసిఆర్ జుట్లే నుండి ఎల్లిండని ఏద్దేవా చేసారు. ఏకంగా హైదరాబాద్ నడిబొడ్డున ఉన్న సెంట్రల్ యూనివర్సిటీ భూములు అమ్మకానికి పెట్టడాన్ని చుస్తే ప్రభుత్వంనికి పట్టిన గతే ఈ ప్రభుత్వానికి పడుతుందని అన్నారు. రాత్రికి రాత్రే వందల జెసిబిలతో చెట్ల కూల్చివేతలు చేస్తుంటే అక్కడ ఉన్న మూగజీవుల ఆర్తనాథాలు ప్రభుత్వం చెవికి ఎక్కడం లేదా అని ప్రశ్నించారు. ప్రశ్నించే గొంతుకులపై నిర్బంధాలు విదిస్తూ హౌస్ అరెస్ట్ లు చేస్తూ విద్యార్థులపై లాఠీ ఛార్జ్ చేస్తూ ఒక నియంతల రేవంత్ రెడ్డి వ్యవహారిస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రతి పక్షంలో ఉన్నప్పుడు భూములు అమ్మొద్దని ప్రజా అవసరాలకు లైబ్రరిలు, హాస్పిటల్, స్కూల్, పార్కులు కట్టాలన్నా కాంగ్రెస్ నాయకులు నేడు అధికారంలోకి రాగానే విలువైన హైదరాబాద్ నడి బొడ్డున ఉన్న భూములపై కన్నేసి గుంట నక్క మాదిరి వ్యవహారిస్తున్నారని విమర్శించారు.



# సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



**అక్షర విజేత నందిపేట్ :**

నందిపేట్ మండల్ కేంద్రంలో ఆర్మూర్ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పొద్దుటూరి వినయ్ రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేషన్ కార్డు ఉన్న లబ్ధిదారులకు ఉచిత సన్న బియ్యం పథకాన్ని మండల్ కేంద్రంలోని రేషన్ షాపుల వద్ద సన్న బియ్యం పథకాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మంద మహిపాల్ ప్రారంభించి సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చిత్రపటలకు పాలాభిషేకం నిర్వహించారు.వారు మాట్లాడుతూ రానున్న రోజుల్లో రేషన్ కార్డు లేనివారికి అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు వచ్చేలా చూస్తామని చెప్పారు.రేషన్ దుకాణాల వద్ద ప్రజలు సంతోషంతో కాంగ్రెస్ పార్టీ కి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఐసుబ్, దమ్మాయి శ్రీను, లింగం, పీరాజీ నాగరాజు, కిష్టాగౌడ్, నిఖిల్, కదిర్, అఫ్జల్,హైమద్,డిష్ గంగాధర్,దేవేందర్ తమ్మల్లా, మన్నె సాగర్, జావీద్,అమీర్, నర్సయ్య,శివ, తదితరులు పాల్గొన్నారు.

# సొమ్మొకరిదీ సోకులొకరివి, రేషన్ బియ్యం పంపిణీపై కాంగ్రెస్ నేతల తీరు హాస్యాస్పదం

**అక్షర విజేత నిజామాబాద్ ప్రతినిధి :**

దేశవ్యాప్తంగా పేదలకు పంపిణీ చేసే బియ్యం ప్రధాని మోదీ అందిస్తుండగా రాష్ట్ర ప్రభుత్వం తామేదో పేదల కోసం గొప్ప త్యాగం చేస్తున్నామన్నట్లు రేషన్ దుకాణాల వద్ద సిఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేస్తూ కాంగ్రెస్ పార్టీ నేతలు హంగామా చేయడం హాస్యాస్పదంగా ఉందని సొమ్మొకరిది సోకులొకరివంటూ బిజెపి జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి ఎద్దేవాచేశారు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీచేసే కార్యక్రమాన్ని ప్రారంభించగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు రేషన్ షాపుల వద్దకు చేరి తమ ప్రభుత్వం పేదలకోసం సన్న బియ్యం అందిస్తోందని ప్రజలముందు గొప్పలు చెప్పకుంటున్నారని, రేషన్ పంపిణీలో కేంద్రం ప్రతి ఒక్క లబ్ధిదారుకు 5కెజీలు అందిస్తే రాష్ట్ర ప్రభుత్వం వాటాగా కేవలం ఒక కిలో బియ్యం మాత్రమే అందిస్తోందని అన్నారు. ఇందుకుగాను కేంద్రం ప్రతియేటా పేదలకు ఇచ్చే బియ్యంవ్యయంలో కేంద్ర ప్రభుత్వం రూ.10వేల కోట్లు వెచ్చిస్తుండగా, రాష్ట్ర ప్రభుత్వం కేవలం రూ.2వేల కోట్లు మాత్రమే ఖర్చు చేస్తోందని ఆయన వివరించారు. దీనిని ప్రజలకు తెలియనివ్వకుండా రాష్ట్ర ప్రభుత్వమే అంతా భరిస్తోందని గొప్పలు చెప్పకోవడం వారి అవివేకానికి నిదర్శనమని దినేష్ కులాచారి విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వ వైఖరి సొమ్మొకరిది, సోకులొరివి అన్న చందంగామారిందని ఎద్దేవా చేశారు. నిరుపేదల ఆకలి తీర్చేందుకుగాను మూడు పూటలా తినేలా కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్రమోడీ సంకల్పించి గత కరోనా కష్ట సమయంలో నిరుపేదల కష్టాలను గమనించి ప్రతి కుటుంబానికి ఉచితంగా గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం రేషన్ షాపుల ద్వారా నిరుపేదలకు బియ్యంపంపిణీ చేస్తున్నారని దినేష్ కులాచారి పేర్కొన్నారు. మరో వైపు తెలంగాణా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి వాటిని అమలుచేయకుండా , ప్రజల్లో పెరుగుతున్న వ్యతిరేకతను కప్పిపుచ్చుకునేందుకు, వక్ర బుద్ధితోనే రేషన్ బియ్యాన్ని తామే అందిస్తున్నామని గొప్పలు చెప్పకోవడానికి కుయుక్తులు చేస్తోందని ఆరోపించారు. రేషన్ దుకాణాలవద్ద కాంగ్రెస్ పార్టీ నేతలు సిఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేస్తుంటే, రేషన్ కోసం వచ్చే ప్రజలు సైతం సొమ్ము ఒకరిది సోకులొరివంటూ విస్మయం వ్యక్తం చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. గత కరోనా కష్ట సమయం నుంచి నేటి వరకు దేశవ్యాప్తంగా రజలకు ఉచిత బియ్యం పంపిణీ చేస్తున్నప్పటికీ బిజెపి నాయకులు ఎప్పుడూరేషన్ షాపుల వద్ద ప్రధాని నరేంద్ర మోడీ ఫొటో ఏర్పాటుచేయడంగాని, పాలాభిషేకం చేయడం గాని చేయడంలేదని, నిరుపేదలకు ఉచితంగా ఆహారం అందించాలనే సంకల్పంతో పనిచేస్తోందని, కాంగ్రెస్ పార్టీ నేతలకు దమ్ముంటే ప్రధాని నరేంద్ర మోడీ ఫొటోను రేషన్ షాపుల వద్ద పెట్టాలని ఆయన సూచించారు. రాష్ట్రంలో డ్రామా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమ



ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత పెరిగినప్పుడల్లా ప్రజల దృష్టి మళ్లించేందుకు ఇలాంటి కొత్త డ్రామాలకు తెరతీస్తుందని, రాష్ట్ర అభివృద్ధిపై ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తోందని ఎదేవా చేశారు.

# ప్రజాపాలనలో పేదలకు సన్న బియ్యం

**అక్షర విజేత, నందిపేట్**



నందిపేట్ మండలంలోని ఖుదావంద్ పూర్ గ్రామంలో రేషన్ షాప్ లో ఆర్మూర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బైండ్ల ప్రశాంత్ నందిపేట్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గుండు హరీష్ ఆధ్వర్యంలో పేదలు కూడా సంపన్నులతో సమానంగా సన్నబియ్యం తినే విధంగా సన్న బియ్యం అందించాలని గొప్ప ఆలోచన చేసి, గౌరవనీయులైన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉగాది పర్వదినా సందర్భంగా ఈ పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా ఆర్మూర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బైండ్ల ప్రశాంత్ గుండు హరీష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేయడం జరిగింది ఈ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని రేషన్ కార్డ్ దారులకు సన్న బియ్యం అందించడం జరిగింది కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమ పతకాలు ప్రజలు అభినందిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తాబ్రెష్, పి ఎ సి ఎస్ డైరెక్టర్ తోట మహేష్, మాజీ ఉపసర్పంచ్ మంగళారపు చిరంజీవి, మాజీ సర్పంచ్ మంగళారపు ధర్మన్న, మైనార్టీ నాయకులు జావీద్,యువజన కాంగ్రెస్ నాయకులు పెరుక ప్రశాంత్, నత్తి అఖిలేష్,రేషన్ షాప్ డీలర్ ఇక్రమొద్దీన్ మంగళారపు సాయిలు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాస్ దరఖాస్తుల గడువు పొడగింపు

**అక్షరవిజేత,రాయికల్:**




రాజీవ్ వికాస్ పథకం దరఖాస్తుల గడువు తేదీ: 14 ఏప్రిల్2025 వరకు జగిత్యాల జిల్లాకలెక్టర్ ఆదేశాల మేరకు పొడిగించామని రాయికల్ మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) చిరంజీవి మరియురాయికల్ మున్సిపల్ కమిషనర్ టి.మనోహర్ సంయుక్తంగా తెలిపారు. మీసేవ కేంద్రాలలో ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్నవారు, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల ప్రజలు రాయికల్ పట్టణ ప్రజలు మున్సిపల్ కార్యాలయంలో దరఖాస్తు కాపీ, వివిధ డాక్యుమెంట్లను సమర్పించాలన్నారు. డాక్యుమెంట్స్ ఉండి ఆన్లైన్లో అప్లై చేయుటకు ఇబ్బందులు వస్తే నేరుగా ఎం.పీ.డీ.వో కార్యాలయంలో మండల ప్రజలు రాయికల్ పట్టణ ప్రజలు మున్సిపల్ కార్యాలయంలో దరఖాస్తు ఫారంతో (మ్యాన్యువల్ గా) కూడా అప్లైచేసుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పించింది .ఎమ్మార్వో కార్యాలయంలో రాజీ యువ వికాస్ పథకం కొరకు దరఖాస్తు చేసుకునే వారికి కుల,ఆదాయ మిగతా సర్టిఫికెట్లు వేగావంతంగా జారీ చేయుటకు చర్యలు తీసుకోవాలని జిల్లాకలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మరియు రాయికల్ పట్టణ ప్రజలకు మున్సిపల్ కార్యాలయంలో రాజీవ్ యువ వికాస్ పథకం అప్లికేషన్ల హెల్ప్ డెస్క్ పాటుచేయడం జరిగిందని ఇరువురు అధికారులుతెలిపారు.

# ప్రతిపక్షాలు ప్రతి అంశాన్ని రాజకీయం చేస్తున్నారు

- బిఆర్ఎస్, బిజెపి రెండు కవల పిల్లలు...
- రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్...
- ప్రభుత్వం తెలంగాణ సెంట్రల్ యూనివర్సిటీ స్థలం
- గుంజుంకుంటున్నట్టు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు
- నేను విద్యార్థి సంఘం నాయకుడిని విద్యార్థులకు విజ్ఞప్తి చేస్తున్నా
- ఈ 400 ఎకరాలు కోర్టు ద్వారా ప్రభుత్వానికి వచ్చింది
- హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి ఈ భూమికి సంబంధం లేదు
- రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రెస్ మీట్ లో మంత్రి పొన్నం ప్రభాకర్



**అక్షర విజేత, రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :**

రాష్ట్ర ప్రభుత్వం సక్సెస్ కాకూడదనే ప్రతిపక్షాలు ప్రతి అంశాన్ని రాజకీయం చేస్తున్నాయని రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ సెంట్రల్ యూనివర్సిటీ స్థలం గుంజుంకుంటున్నట్టు తప్పుడు ఆరోపణలు చేస్తూ, విద్యార్థులను రెచ్చగొడుతున్నారని, బిఆర్ఎస్, బిజెపి రెండు కవల పిల్లలని తెలిపారు. రాజన్న సిరిసిల్లా జిల్లా కేంద్రంలోని, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో ముళ్ల కంచెలు తొలగించి ఇందిరా పార్క్, ధర్నా చౌక్ ఓపెన్ చేసి ప్రజాస్వామిక పరిపాలన కొనసాగించామన్నారు. బిఆర్ఎస్, బిజెపి లు ప్రజా ప్రభుత్వానికి పిల్లి శాపనార్థాలు పెడుతూ ప్రభుత్వం కూలిపోతుందని రాజకీయం చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం తెలంగాణ సెంట్రల్ యూనివర్సిటీ స్థలం గుంజుంకుంటున్నట్టు ఆరోపణలు చేస్తున్నారని, నేను విద్యార్థి సంఘం నాయకుడిని విద్యార్థులకు విజ్ఞప్తి చేస్తున్నా, ఈ 400 ఎకరాలు కోర్టు ద్వారా ప్రభుత్వానికి వచ్చిందని, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి ఈ భూమికి సంబంధం లేదని పేర్కొన్నారు. కిషన్ రెడ్డి, బండి సంజయ్, బిఆర్ఎస్ పార్టీ ఒకే గొంతుగా తానా తందన అంటున్నారని, బండి సంజయ్ అప్రకటిత అభద్రత భావాన్ని సృష్టించడంలో డాక్టరేట్ పొందారని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎన్ని వందల ఎకరాల భూములు అమ్మారో, ఎన్ని ప్రభుత్వ రంగ సంస్థలను మూసేశారో ప్రజలకు తెలుసన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఎయిర్ ఇండియా, బిఎస్ఎన్ఎల్, ఎయిర్పోర్ట్, పోర్టులు, సింగరేణి గనులు, ఎల్ఐసి సంస్థలు, రైల్వే లైన్లు అమ్మేశారని, ప్రభుత్వ రంగ సంస్థలను ఆధాని, అంబాని పేరు మీద అమ్మేసిన మీరు మాట్లాడుతున్నారా అని ప్రశ్నించారు. దేశంలో, రాష్ట్రంలో మీరు చేసిన అకృత్యాలు ప్రజలదరికి తెలుసని, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి స్థలం ఇచ్చిందే మేమని, మీరు మల్లారెడ్డికి, పళ్ళ రాజేశ్వర్ రెడ్డి కి యూనివర్సిటీలు ఇచ్చారని, మేం కొత్తగా చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీ, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీలు తీసుకొస్తున్నామని తెలిపారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ స్థలంలో ఎలాంటి జింకలు చనిపోలేదని, విద్యార్థులు రాజకీయ నాయకుల అంశంలో ప్రేరేపితం కావొద్దని, ప్రభుత్వాన్ని బదనాం చేస్తూ, అబద్ధాలు దుష్ప్ర ప్రచారం చేస్తే జాగ్రత్త అని హెచ్చరించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజక వర్గ ఇంచార్జ కే.కే. మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సన్నం బియ్యం పథకాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు



**అక్షర విజేత, మోర్తాడ్ :**

మోర్తాడు మండలం డోన్ పాల్ గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన సన్న బియ్యం పథకాన్ని మోర్తాడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముత్యాల రాములు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు నిజమైన ఆహార భద్రత కల్పించింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని చెప్పుకొచ్చారు. గతంలో పేదలకు సన్న బియ్యం పంపిణీ ఎప్పుడు జరగలేదని.. కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో సన్న బియ్యం పంపిణీ ప్రారంభం వల్ల పేదలకు ఎంతో లబ్ధి కలగనుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించిన సన్న బియ్యం పథకం కూడా చరిత్రలో నిలిచిపోయేలా ఉందన్నారు. శ్రీమంతులే కాదు పేద ప్రజలు కూడా సన్నబియ్యం తినాలనే ఉద్దేశంతో ప్రతి పేదవాని కడుపు నిండాలనే ఉద్దేశంతోప్రజా ప్రభుత్వం రేషన్ కార్డులపై సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పర్సా దేవన్న, స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా యువజన కాంగ్రెస్ కార్యాచరణ

**యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు విపుల్ గౌడ్**





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి:**

స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు లక్ష్యంగానే యువజన కాంగ్రెస్ భవిష్యత్ కార్యక్రమం రూపొందిస్తుందని యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు విపుల్ గౌడ్ అన్నారు. మంగళవారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా కాంగ్రెస్ భవన్ లో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు విపుల్ గౌడ్ అధ్యక్షతన మొదటి జిల్లా సమీక్షా సమావేశం నిర్వహించారు. యువజన కాంగ్రెస్ ఎన్నికలు జరిగిన తరువాత మొదటిసరి నూతన కార్యవర్గ సమావేశం కాంగ్రెస్ భవన్ లో నిర్వహించడం జరిగింది. దీనికి ముఖ్య అతిథులుగా జిల్లా ఇంఛార్జ్ లు రంగనాథ్, వెంకట రామారావు హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ పార్టీ లో పునాది లాంటిదని పార్టీ తీసుకునే ప్రతి కార్యక్రమంలో ముందుండాలని అన్నారు. వచ్చే స్థానికసంస్థ ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ నాయకులకు అవకాశం ఇవ్వాలని తీర్మానం చేసారు. యువజన కాంగ్రెస్ కార్యకర్తలు బలంగా ఉన్నప్పుడే గ్రామస్థాయిలో కాంగ్రెస్ పార్టీ మనుగడ కొనసాగుతుందని పార్టీ ఏ కార్యక్రమాలు ఇచ్చిన యువజన కాంగ్రెస్ కార్యకర్తలు విజయవంతం చేయాలనీ వారు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి చేస్తున్న అభివృద్ధి పనులను అమలు చేస్తున్న పతకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపుకొరకు కృషిచేయాలని వారు తెలిపారు.పార్టీ చేపడుతున్న జై బాపు, జై భీం, జై సంవిధాన్ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ కీలకపాత్ర పోషించాలని అన్నారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధానకార్యదర్శులు విక్కీ యాదవ్, నరాల నీహార్ ,జిల్లా ఉపాధ్యక్షులు అనుపాల్ కిరణ్, ప్రధానకార్యదర్శులు నరేందర్ గౌడ్, ఆదిత్య పాటిల్, ఇర్ఫాన్, రాజు గౌడ్ , రాషేద్ ,ముద్దసిర్, నియోజికవర్గ అధ్యక్షులు,మండల అధ్యక్షులు, కార్యవర్గసభ్యులు పాల్గొన్నారు.

# గ్రూప్ వన్‌లో ఐదవ ర్యాంక్ సాధించిన సిద్దాల కృత్తిక

**మట్టిలో మాణిక్యం కృత్తిక ను అభినందించిన**
**మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్ర రెడ్డి**



**అక్షర విజేత మహేశ్వరం**

మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన సిద్దాల లావణ్య, బీరప్పల కుమార్తె కృత్తిక గ్రూప్-1 పరీక్షలో ఐదవ ర్యాంకు సాధించి తన ప్రతిభను నిరూపించుకుంది.ఆమె విజయాన్ని గౌరవిస్తూ మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రివర్యులు సబితా ఇంద్రారెడ్డి, శాలువాతో సత్కరించి, హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మట్టిలో మెరిసిన మాణిక్యం లాంటి కృత్తిక, కష్టానికి లభించే ఫలితానికి ప్రతీక. ఆమె భవిష్యత్తులో ఉన్నతమైన పదవిని చేపట్టబోతుండటం గర్వకారణం” అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన పలువురు నాయకులు, ప్రముఖులు పాల్గొని కృత్తికను అభినందించారు.



# ప్రజా ప్రభుత్వంలో పేద కుటుంబాలందరికీ సన్నబియ్యం పంపిణీ

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**అక్షర విజేత, గణపురం:**

గణపురం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుహాజరై, ప్రజలకు సన్నబియ్యం పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన మాట ప్రకారం ప్రతీ నిరుపేద కుటుంబానికి సన్నబియ్యం పంపిణీ చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. రేషన్ కార్డులోని ఒక్కో కుటుంబ సభ్యునికి ఆరు కిలోల చొప్పున సన్నబియ్యం ను అందించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేనప్పటికీ ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ సంవత్సరంన్నర కాలంలో సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేస్తున్నారనిఎమ్మెల్యే అన్నారు. గతంలో రేషన్ బియ్యం పంపిణీ మాఫియాలు ఉండేవని ఇప్పుడు వాటిని శాశ్వతంగా నిర్మూలించామని తెలిపారు. పేద ప్రజలు కూడా ప్రతిరోజూ సన్నబియ్యం తినేలా చేయాలనే సంకల్పంతోనే రాష్ట్రంలోని మూడు కోట్ల మంది ప్రజలకు ఉచితంగా సన్నబియ్యం అందించే పథకాన్ని ప్రారంభించామని చెప్పారు.అనంతరం గణపురం మండలంలోని సిఎం రిలీఫ్ ఫండ్ 26 మంది లబ్దిదారులకు రూ.8,36,000 చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు.ఆసుపత్రిలో వైద్యము చేయించుకొని డబ్బు లేక అవస్థలు పడుతున్న నిరుపేద కుటుంబాలను ఆదుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎప్పటికప్పుడు ప్రజలకు అందజేస్తుందని ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్యక్రమములో మండల కాంగ్రెస్ నేతలు,అధికారులు పాల్గొన్నారు.

